స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


**తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాదుల పాత్ర చారిత్రాత్మకం**

- బీజేపీ పోరాట ఫలితంగానే తెలంగాణ విమోచన చరిత్రకు అధికారిక గుర్తింపు: మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్‌రావు
- బీజేపీ అధికారంలోకి వస్తే అధికారికంగా..: రాంచందర్‌రావు


6



| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 116 | ఆదివారం, సెప్టెంబర్ 13, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 116 | SUNDAY, SEPTEMBER 13, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |





# ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం

- ఏకపక్ష సుంకాలు, ఆంక్షలపై బ్రిక్స్ దేశాల ఆందోళన
- చేతులు కలిపిన మోడీ, పుతిన్, జిన్‌పింగ్.. సదస్సులో యూనిటీ ఫొటో
- అమెరికా దాడుల ప్రస్తావనకు మాత్రం దూరం
- పశ్చిమాసియా సంక్షోభంపై చర్చలు, దౌత్యమే మార్గం
- పహల్గాం ఉగ్రదాడిపై బ్రిక్స్ దేశాల తీవ్ర ఖండన
- గాజాలో ఇజ్రాయెల్ హింసపై ఆవేదన
- నావికుల భద్రతకు ప్రత్యేక నెట్‌వర్క్
- భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు
- ఘనంగా ప్రారంభమైన బ్రిక్స్ సమావేశాలు
- ప్రధాని నరేంద్ర మోదీ దౌత్య విజయం



న్యూఢిల్లీ: భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశంలో న్యూ ఢిల్లీ డిక్లరేషన్ 2026 కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్ కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. భారత్ న్యూ ఢిల్లీ డిక్లరేషన్‌కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకాభిప్రాయం లభించడం భారత్‌కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటిచెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదని మోదీ స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని సూచించారు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు, అందరినీ కలుపుకుని మిగతా 2లో..

## మనస్పర్థలు వివాదాలుగా మారకూడదు

- సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందాం
- ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షిజిన్‌పింగ్ నిర్ణయం
- ప్రధాని మోదీ, జిన్‌పింగ్ నిర్ణయం




న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: భారత్–చైనా మధ్య సరిహద్దుతోపాటు ఇతర అంశాలపై ఏర్పడే అభిప్రాయ బేధాలను వివాదాలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకుందామని ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నిర్ణయించారు. రెండు దేశాల మధ్య సుదీర్ఘ సన్నిహిత సంబంధాల కోసం కలిసి పనిచేద్దామని జిన్‌పింగ్ తెలిపారు. బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు శనివారం భారత్‌కు వచ్చిన జిన్‌పింగ్‌తో.. మోదీ సమావేశమయ్యారు. 50 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. రెండుదేశాల మధ్య గాల్వాన్ ఘర్షణ తర్వాత ఏర్పడిన అపనమ్మకాలను తొలగించుకొనే దిశగా చర్చలు జరిగినట్లు విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. చర్చల అనంతరం ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుం టామని తెలిపారు. బ్రిక్స్ కూటమిని మరింత బలోపేతం చేసేందుకు భారత్‌తో కలిసి పనిచేస్తామని జిన్‌పింగ్ వెల్లడించారు. ప్రపంచంలో అతిపెద్ద దేశాలైన భారత్– చైనా మిగతా 2లో..

## నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుదాం

- మనవి కాని నిర్ణయాలకు ప్రభావితం అవుతున్నాం
- వచ్చే 20 ఏళ్లకు బ్రిక్స్‌లో సంస్కరణలు అమలుచేయాలి
- ఐరాస భద్రతా మండలిని విస్తరించే సమయమిదే
- 'బ్రిక్స్' ప్రారంభోపన్యాసంలో ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: ప్రపంచ ఆర్థిక, రాజకీయ విధాన నిర్ణయాల్లో సమూల మార్పులకు బ్రిక్స్ దేశాలు నడుం బిగించాలని ప్రధాని మోదీ కోరారు. ఇకపై ఎంతమాత్రమూ నిర్ణయాలను అనుసరించే దేశాలుగా ఉండిపోకూడదని, విధాన నిర్ణయాలు తీసుకొనే శక్తులుగా ఎదుగుదామని పిలుపునిచ్చారు. రెండు రోజుల బ్రిక్స్ వార్షిక శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా శనివారం ఆయన కూటమి అధ్యక్ష హోదాలో ప్రారంభోపన్యాసం చేశారు. అంతర్జాతీయ పాలనా విధానాల్లో సంస్కరణల కోసం 10 పాయింట్ల ఫార్ములాను ప్రతిపాదించారు. బ్రిక్స్‌లో సభ్యదేశాల మధ్య మరింత సమన్వయం కోసం త్రయోకా వ్యవస్థను సూచించారు. 'అంతర్జాతీయ పాలనా విధానం ప్రస్తుతం ప్రత్యేక హక్కుల పిరమిడ్‌లా ఉంది. పిరమిడ్ శిఖరంపై ఉన్నవాళ్లు మిగతా 2లో..

# 22ఏలో దొరల దోపిడీ

- గంటల్లో జాబితా నుంచి తీసి పెట్టారు..
- ధరణిలో సీక్రెట్ లాక్స్.. అర్ధరాత్రి రిజిస్ట్రేషన్లు.. బలైన వందలాదిమంది
- ఎన్నికల ఖర్చు కోసం మెదక్ జిల్లాలో 372 ఎకరాలు ఆంధ్రా బడా కంపెనీకి కట్టబెట్టారు
- మాకు వారసత్వంగా వచ్చిన సమస్యల్లో ఇదొకటి జాబితాలో మేం కొత్తగా ఎకరా కూడా చేర్చలేదు
- 47,440 ఎకరాలను పరిష్కరించి తగ్గించాం
- రూపాయి జీతంతో చేస్తున్న నేను రాజీనామా చేయాలా!?
- 21 కోట్లు తీసుకుని అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలా?
- శాసన సభలో 22ఎపై స్వల్పకాలిక చర్చలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, సెప్టెంబరు 12 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు భూముల వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యంగా 22ఏ నిషేధిత భూముల జాబితా అంశం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరఎస్ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. 22ఏ కారణంగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని, భూముల రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని బీఆరఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. తాజాగా అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గణాంకాలతో బీఆరఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 22ఏ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గత బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని, భూముల విలువలు భారీగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతోందని విమర్శించారు. ఈ ఆరోపణలకు అసెంబ్లీ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమాధానమిచ్చారు. 22ఏ కారణంగా రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రాబడి తగ్గిపోయాయన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన గణాంకాలను వెల్లడించారు. మంత్రి అసెంబ్లీకి తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలి కట్ట గ్రామ సర్వే నెం.271లోని 4-32 ఎక రాల అసైన్డ్ మిగతా 2లో..

# బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా హైదరాబాద్

- హైదరాబాద్ వైభవాన్నికాపాడుతాం
- సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం
- మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు
- శాసనసభలో 'క్యూర్'-2026 బిల్లు..

హైదరాబాద్, సెప్టెంబర్ 12 (వార్త వేదిక సూర్య):



కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లు–2026ను మంత్రి శ్రీధర్‌బాబు శాసన సభలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్‌ను బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బిల్లు తెచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా క్యూర్ చట్టంలో మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడే విధంగా చేయాలనే ఉద్దేశంతో మూసీ పునరుజ్జీవం మిగతా 2లో..




# పొంగులేటివన్నీ అబద్ధాలే

- నిషేధిత జాబితాలోని ఉపశమనం ఏది?
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు
- పొంగులేటివి అహంకారపు మాటలు: పల్లా

హైదరాబాద్, సెప్టెంబరు 12 (వార్త వేదిక సూర్య):

"రాష్ట్రంలో 22–ఏ నిషేధిత భూముల జాబితాలోని బాధితులకు ఎలాంటి ఉపశమనం కలగలేదు. అసెంబ్లీ సాక్షిగా ఆ జాబితా నుంచి తమ పేర్లను తొలగిస్తారని ఆశించిన బాధితులకు నిరాశే మిగిలింది. ఉద్దేశపూర్వకంగానే శాసనసభ నుంచి మమ్మల్ని సస్పెండ్ చేశారు. 22ఏ భూములపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అబద్ధాల ప్రవాహాన్ని పారించారు'' అని మాజీ మంత్రి టి.హరీశ్ రావు మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్ లో 22ఏ పై విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ని ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. మొత్తానికి తప్పు జరిగిందని మంత్రి ఒప్పుకున్నారని, సమస్యను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో ఎందుకు చెప్పడం మిగతా 2లో..

## విదేశాల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్

- రూ.180 కోట్లు విడుదల చేసిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ప్రభుత్వం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు భారీ ఊరట కల్పించింది. పెండింగ్‌లో ఉన్న ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.179.9 కోట్లను తాజాగా విడుదల చేసింది. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఈ నిధుల కేటాయింపు జరిగింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,008 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. విడుదలైన నిధుల్లో అత్యధికంగా ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద 1,063 మంది మైనారిటీ విద్యార్థులకు రూ.76.1 కోట్లు కేటాయించారు. అలాగే, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా 1,193 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.48.4 కోట్లు, 573 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.36.9 కోట్లు, మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యా నిధి కింద 179 మంది బీసీ విద్యార్థులకు రూ.18.4 కోట్లు అందజేయనున్నారు.

# 'సంజీవని' గేమ్‌చేంజర్

- జనవరి 1 నుంచి డిజిటల్ హెల్త్ రికార్డులు
- వైద్యారోగ్య రంగంలో సాంకేతికత వినియోగం
- ప్రజలకు మెరుగైన వైద్యసేవలే ప్రభుత్వ లక్ష్యం
- ఫార్మా రంగానికి చిరునామాగా రాష్ట్రం
- మెడ్‌టెక్‌లో వైద్య పరికరాల ఉత్పత్తికి ప్రోత్సాహం
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం
- ప్రజల భాగస్వామ్యంతో నం.1గా ఏపీ: చంద్రబాబు
- ఏపీ సురక్షితమైన చేతుల్లో ఉంది: నడ్డా
- బయోవ్యాలీకి కమిటీని పంపిస్తామని హామీ 249 కోట్లతో 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు,
- 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు ప్రారంభం

అమరావతి, సెప్టెంబరు 12 (వార్త వేదిక సూర్య):




రాష్ట్ర వైద్యరంగంలో సంజీవని పథకం గేమ్‌చేంజర్‌గా మారనుందని సీఎం చంద్రబాబు అన్నారు. వచ్చే జనవరి 1 నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి శనివారం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. తొలుత విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను వారిద్దరూ సందర్శించి, ప్రారంభించారు. అనంతరం విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళా వేదికలో ఏర్పాటు చేసిన సభా వేదిక వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఫార్మా రంగానికి ఏపీ చిరునామాగా ఉందని, మెడ్‌టెక్ పార్క్ ద్వారా వైద్య పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. వైద్యారోగ్య రంగంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత 12ఏళ్లలో వైద్యరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని మిగతా 2లో..

## పొంగులేటివన్నీ అబద్ధాలే

(మొదటి పేజీ తరువాయి)

లేదని నిలదీశారు. ఎంత బుకాయించినా చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరని మంత్రి పొంగులేటిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలోనే నిషేధిత జాబితాలో భూములను పెట్టారని చెబుతున్న మంత్రి.. ఈ అంశంపై ఎందుకు క్షమాపణలు చెప్పారని, అధికారుల మీద నెట్టే ప్రయత్నం ఎందుకు చేశారని నిలదీశారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే చీర లాగారని, ఈ ఘటనపై క్షమాపణ చెప్పాలని, ఈ అంశంపై సభలో మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరితే.. బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని ఆరోపించారు. ''మా మామ.. ఓ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. మా మామ రిటైర్డ్ బ్యాంకు అధికారి. 1995లో అప్పటి ప్రభుత్వం మాజీ సైనికుడు సత్యనారాయణకు భూమిని కేటాయించింది. ఆ తర్వాత ఆ భూమికి 2010లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చింది. దాని ఆధారంగా మా మామ చెక్ ఇచ్చి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ భూమి విలువ 15 కోట్లు అంటున్నారు. 50 లక్షలు ఇస్తే ఆ భూమికి రిజిస్ట్రేషన్ చేసిస్తాం'' అని హరీశ్ చెప్పారు.

### అహంకారపు మాటలు: పల్లా

మంత్రి పొంగులేటి చాలా అహంకారంతో మాట్లాడారని, కేసీఆర్, హరీశ్ రావు మీద ఆయన మాట్లాడటం అహంకారానికి పరాకాష్ట అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. హరీశ్ రావును జనగామ తీసుకువెళ్లి ఆయన (పొంగులేటి) అక్రమాలు బయట పెట్టామని, దానివల్లే తన మీద కోపం పెంచుకున్నారని ఆరోపించారు. ''వట్టినాగులపల్లిలో నేను కొనుగోలు చేసింది ఎకరం 10 గుంటలే. అక్కడ నా పేరు మీద 29 ఎకరాల భూమి ఉందని.. అది భూదాన్ భూమి అని ప్రచారం చేస్తున్నారు. ఆ భూమి నాది అని రుజువు చెయ్యాలి'' అని సవాల్ విసిరారు. ఆ మొత్తం భూమి తనదేనని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. లేదంటే మంత్రి పొంగులేటి రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు.



## రైల్వే బ్రిడ్జి కింద దారిలో నీరు నిలవకుండా చేయాలి

భువనగిరి టౌన్ సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి పట్టణంలోని బొమ్మాయి పెల్లి 11వ వార్డులో రైల్వే బ్రిడ్జి లైన్ కొత్త లైన్ వేయడంతో అండర్పాస్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతా ఉంది సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ.. పాత బిడ్జి పక్కనుండి కాలువ నుండి నీరు వెళ్ళేది కొత్త బ్రిడ్జి వేసిన తర్వాత బ్రిడ్జి కింద వర్షపు నీరు పొలాల నుండి వచ్చే నీరు బ్రిడ్జి మధ్యలో నీరు ఆగడం వలన కింద లోతుగా ఉన్నందున వర్షము వస్తే బ్రిడ్జి కింది నుండి పోయే పరిస్థితి లేదు సైకిల్ మోటార్లు గాని కార్లు గాని ట టాక్టర్ లు గాని పశువులు గాని వెళ్లే పరిస్థితి ఉండదు పాత బ్రిడ్జి పక్కన కాలువ నుండి నీరు పోవడానికి ఉండెను ఆ కాల్వను సరిచేసి వాటర్ పోయేటట్లు చేయాలని రైల్వే అధికారులను సిపిఎం పార్టీ కోరుతున్నది అదే విధంగా సైడ్ ఉన్న గోడను కూడా తీసివేయడంతో రైల్వే కట్ట మట్టి మొత్తము రోడ్డుపైకి వచ్చి బ్రిడ్జి కిందికి చేరే అవకాశం ఉన్నది అందుకు బ్రిడ్జి గోడను కూడా నిర్మించాలని రైతులు గ్రామస్తులు కోరుతున్నారు లేనిపక్షంలో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులతో పోరాటాలు చేయవలసి వస్తుంది ఇప్పటికైనా రైల్వే అధికారులు ఆ బ్రిడ్జిని పరిశీలించి వాటర్ నిలవకుండా చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పార్టీ సీక్రెట్ సభ్యులు గంధ మల్ల మాతయ్య, పర్వత్ బాలకృష్ణ, శాఖ కార్యదర్శి బండి రవి, బండి వెంకటేశం, గుండెబోయిన కృష్ణ, పర్వత్ ఎట్టయ్య గాడిద నరసింహ, బండి మల్లేష్, చిలుకూరి మల్లారెడ్డి, కడారి మహేష్, పర్వ సురేష్, కడారి ఐలయ్య, దొడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజించాలి: దబ్బటి శేఖర్

చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య):

సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ సెప్టెంబర్ 14 రోజున వినాయక చవితి పండుగ సందర్భంగా యువకులు, ఇంట్లో పూజించేవారు మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ కెమికల్ రంగులతో తయారుచేసిన వినాయకుడికి యువత దూరంగా ఉండి పర్యావరణాన్ని కాపాడాలని యువతకు తెలియజేస్తున్నాను.



# ఢిల్లీ డిక్లరేషన్'కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు వెళ్లేందుకే ప్రయత్నిస్తామని ప్రధాని తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. అధికారాలు, విశేషాధికారాలు ఉన్న అగ్ర దేశాల వ్యవస్థను రాబోయే 20 ఏళ్లలో ఒక భాగస్వామ్య వేదికగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ సభ్య దేశాల కోసం ఒక సురక్షితమైన డిజిటల్ రిపోజిటరీ (డేటాబేస్) సృష్టించగలమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సంస్కరణల దిశానిర్దేశం చేయడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను, అంగీకరించిన అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి 'బ్రిక్స్ కంటిన్యూటీ, ఇంప్లిమెంటేషన్ మెకానిజం' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కష్టకాలంలో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలకు ఈ కూటమి ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విభేదాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది. న్యూ దిల్లీ డిక్లరేషన్ లోని కీలక విషయాలు చూస్తే.. ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధనలకు విరుద్ధంగా, వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్ష సుంకాలు పెరగడంపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి ఏకపక్ష చర్యలను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధాలు, ఘర్షణలను శాంతి యుతంగా, దౌత్యపరంగా మాత్రమే పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ కూటమి స్పష్టం చేసింది. అలాగే ప్రపంచంలో నెలకున్న సమస్యలపై వివిధ దేశాలు చూసే దృక్కోణాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపాయి. దాంతోపాటు అంతర్జాతీయ సమస్యలపై శాంతి యుత చర్చలు, భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పాయి. అలాగే గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది క్రిమినల్ చర్య అని ఎప్పటికీ క్షమించరానిదాని తెలిపాయి. ఈ ఘోర ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరెందరో గాయపడినట్లు వివరించాయి. ఇలాంటి ఉగ్రవాద చర్యలను అసలు ఉపేక్షించేది లేదని బ్రిక్స్ కూటమి దేశాలు స్పష్టం చేశాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనేందుకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించాయి. వీటితోపాటు మారుతున్న, వర్తమాన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని బ్రిక్స్ దేశాలు డిమాండ్ చేశాయి. భారత్ నేతృత్వంలో ఈ బ్రిక్స్ సదస్సు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తీర్మానించాయి. ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్?, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వాస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

# 22ఏలో దొరల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

భూమిని హరీశ్ రావు పరపతిని ఉపయోగించుకుని ఆయన మామ 1.8.2023న 22ఎ నుంచి తొలగించి పట్టా భూమిగా మార్పు చేసుకున్నారు. మెదక్ జిల్లా శివంపేట మండలం సికింద్లాపూర్‌లో 569-05 ఎకరాల ఇనాం భూ కుంభకోణం చేశారు. 2023 ఎన్నికలకు ముందు అక్టోబరు 5న 372 ఎకరాలను ఆంధ్ర బడా కంపెనీకి కట్టబెట్టారు. వాళ్లిచ్చిన డబ్బును ఎన్నికల్లో ఖర్చు పెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక ఆ అక్రమ ఉత్తర్వులను రద్దు చేశాం.... గత ప్రభుత్వ హయాంలో కొల్లగొట్టిన భూముల వివరాల్లో కొన్ని సభ ముందు ఉంచుతున్నానంటూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించిన వివరాలివి! ధరణితో నాటి దొరలు భూములను దోచేశారని, 22ఏ నిషేధిత జాబితాను ఇష్టారాజ్యంగా వాడుకున్నారని, ఇప్పుడు భూ భారతిపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. గంటల వ్యవధిలో అనేక భూములను ఆ జాబితా నుంచి తీసేసి.. రిజిస్ట్రేషన్లు అయ్యాక తిరిగి ఆ జాబితాలో పెట్టేశారని తెలిపారు. 22ఏపై శాసనసభలో జరిగిన స్వల్పకాల చర్చకు శనివారం అసెంబ్లీలో ఆయన సమాధానం ఇచ్చారు. ప్రతిపక్ష నేతలు హరీశ్ రావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు గతంలో చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలను వీడియో క్లిప్పింగ్ ద్వారా చూపిస్తూ సమాధానం ఇచ్చారు. 2023 ఎన్నికల నోటిఫికేషన్‌కు రెండు రోజుల ముందు, నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా అనేక భూ ఆక్రమణలకు పాల్పడ్డారని వెల్లడించారు.

### ప్రతి అంగుళం భూమికి క్యూఆర్ కోడ్‌తో లెక్క

శకుని మామ ప్రణాళిక వేస్తే.. అబద్దాల అగ్గిపెట్టెల రావు దాన్ని అమలు చేసి పేదల అసైన్డ్ భూములు, కోర్టు కేసుల్లో ఉన్న భూములను కొట్టేశారని పొంగులేటి చెప్పారు. ''తెలంగాణకు చెందిన 2.49 కోట్ల ఎకరాల భూమిని విదేశీ సంస్థ టెరాసిస్‌కు ధరణి పేరుతో తాకట్టు పెట్టిన ఘనత నాటి ముఖ్యమంత్రిదే. ధరణిని అడ్డం పెట్టుకుని అర్ధరాత్రి సైతం రిజిస్ట్రేషన్లు చేశారు. భూములు అమ్ముకోలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వందలాది మంది దొరవారి ధరణికి బలయ్యారు. ధరణిలోని అనేక మాడ్యుల్స్‌కు సీక్రెట్ లాక్‌లు ఏర్పాటు చేశారు. ఒకరిద్దరు రెవెన్యూ అధికారులు వారి మాట వినలేదని ఏకంగా వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థనే రద్దు చేశారు'' అని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి ధరణిలో 2.46 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ధరణి నుంచి భూభారతికి మార్చే సమయానికి మరో మూడు లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటిని పరిష్కరిస్తున్నామని చెప్పారు. నిషేధిత జాబితా సమస్యను కేసీఆర్ పదేళ్ల పాలనలో పరిష్కరించకపోవడం వల్లే ఇప్పుడు ఇన్ని ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. ''ప్రతి సమస్యను పరిష్కరించే పనిలో ఉన్నాం. ప్రతి అంగుళం భూమిని రికార్డుల్లోకి ఎక్కిస్తున్నాం. ప్రతి అంగుళం భూమికి క్యూఆర్ కోడ్‌తో కూడిన మ్యాప్ ఇస్తాం. అందరి సూచనలతో 22ఎ జాబితాను సరిచేస్తున్నాం. పేదవాడికి కష్టం కలగకుండా ఏవిధంగా చేస్తే మంచి జరుగుతుందో పరిశీలించి.. ఆ తీపి కబురు త్వరలో చెబుతాం'' అని వివరించారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నా పట్టాలు లేని వారి సమస్యను భూ భారతితో పరిష్కరించామని, కేసముద్రం మండలం నారాయణపురంలో రైతులకు 1600 ఎకరాలకు, సూర్యాపేట మండలంలో 3,450 ఎకరాలకు క్యూఆర్ కోడ్‌తో సర్వే చేసి ప్రతి రైతుకు పాస్‌బుక్‌లు ఇచ్చామని తెలిపారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండలం రామచంద్రాపురంలో గిరిజనులు, గిరిజనేతరుల సమస్యను గుర్తించి పది వేల ఎకరాలు పంపిణీ చేయబోతున్నామని, పాల్వంచలో 4,500 ఎకరాలు సర్వే ద్వారా రైతులకు అప్పగించనున్నామని, సత్తుపల్లి నియోజకవర్గంలో నూ 8 వేల ఎకరాల సర్వే చివరి దశలో ఉందని వివరించారు. ప్రతి జిల్లాలో సర్వే పూర్తి అయితే గట్ల పంచాయితీలు మాయమవుతాయన్నారు. ఇందుకోసం అధిక సంఖ్యలో సర్వేయర్లను నియమించుకుంటున్నామన్నారు. సీక్రెట్ లా క్‌లు లేకుండా చేశామన్నారు. ధరణిలో 80 మాడ్యుల్స్ ఉంటే ప్రస్తుతం వాటిని ఐదు చేశామన్నారు.

### మేం కొత్తగా చేర్చిందేమీ లేదు

''22ఏలో పెట్టింది మేము కాదు. పీవోటీ చట్టం ప్రకారం వాటిలోనే ఉన్నాయి. పరిష్కరించాల్సింది పోయి మామీద నిందలేస్తున్నారు. నిషేధిత భూముల జాబితాను బహిరంగ పరచాలని కోర్టు ఆదేశించింది. అభ్యంతరాలు వస్తే పరిష్కరించడానికి కమిటీ ఏర్పాటు చేయాలంది. ఈ క్రమంలోనే దాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టాం. జీఓ నెంబర్ 121 ప్రకారం ఆనాటి నిషేధిత జాబితాలో ఉన్న అదే కాపీని కలెక్టర్లు అప్‌లోడ్ చేశారు. కొత్తగా చేర్చిందేమీ లేదు. ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు. పరిష్కారమైన కొన్ని ఇందులో ఉండటం ఆందోళన కలిగించింది. వాటిని పరిష్కరిస్తున్నాం. ప్యూర్ పరిధిలో సమస్యను పరిష్కరించాం. ఫిర్యాదు వచ్చిన తర్వాత ఐదు రోజుల్లోనే సరిదిద్దుతున్నాం. మేం సరిదిద్దడం ప్రారంభించిన తర్వాతే వారు ఆరోపణలు చేస్తున్నారు'' అని మంత్రి పొంగులేటి వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ నిషేధిత జాబితాలో 47,440 ఎకరాలు తగ్గాయని తెలిపారు. గతంలో పాస్ బుక్‌లు పెట్టి రాష్ట్రవ్యాప్తంగా రైతుబంధును దోచుకున్న దొరల లెక్కలన్నీ ఇప్పుడు బయట పడుతున్నాయని తెలిపారు. నాగార్జునసాగర్ మండలంలో 13 గ్రామాల్లో సర్వే చేస్తే 14 వేల ఎకరాలు తేలిందని, ఇందులో 4 వేల ఎకరాల్లో బోగస్ పాస్‌బుక్‌లు ఉన్నాయని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి 22ఏ పేరిట కడుపులు కొట్టారని, ధరణి పేరిట దందాలు చేశారని, దీనిపై మాట్లాడే ధైర్యం లేక చర్చలో పాల్గొనకుండా ఉండేందుకు గొడవలు సృష్టించి పారిపోయారని ఆరోపించారు.

### రూపాయి జీతంతో పని చేస్తున్నా

బీఆర్ఎస్ నేతలు దురుద్దేశంతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని పొంగులేటి చెప్పారు. ''చీము, నెత్తురు, సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని నన్ను అడుగుతున్నారు. ఇన్నేళ్లు అధికారాన్ని అనుభవించి,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వారు రాజీనామా చేయాలి కదా!? నేను కేవలం ఒక్క రూపాయి జీతం తీసుకుని అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తున్నాను. ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ప్రభుత్వ జీతం, ఇతర అలవెన్సులు రూ.21 కోట్లు తీసుకుని అసెంబ్లీకి, ప్రజలకు ముఖం చాటేసిన కేసీఆర్ రాజీనామా చేయాలి'' అని డిమాండ్ చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తూ భూ సమస్యలను పరిష్కరిస్తున్న తాను రాజీనామా చేయాలా..? అసెంబ్లీలోకి అడుగు పెట్టని కేసీఆర్ రాజీనా చేయాలా? అని ప్రశ్నించారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఆస్తులను పెంచుకోవడం మీదే శ్రద్ధ పెట్టారని విమర్శించారు. అధికారంలో ఉంటే అవినీతి, ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్ హరీశ్ నైజమన్నారు. ధరణి వంటి దరిద్రాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ కిందపడి పోర్లాడినా మళ్లీ ముఖ్యమంత్రి కాలేరని స్పష్టం చేశారు. చర్చ పెట్టాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అడుగుతున్నారని, చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే, మీరు స్క్రిప్ట్ రాస్తే వాళ్లు చదివి.. వాళ్లు రాస్తే మీరు చదవడం మానుకోవాలని హితవు పలికారు.

# 'సంజీవని' గేమ్‌చేంజర్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. దేశంలో మెడికల్ సీట్లను 51వేల నుంచి రెండింతలకు పైగా పెంచిందని తెలిపారు. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత భారతదేశానికి, ప్రధాని మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని, జన ఔషధ కేంద్రాల ద్వారా పేదలకు మందులు అందుతున్నాయని చెప్పారు. అభా కార్డుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వంటశాలను ఫార్మసీగా, ఆహారాన్నే ఔషధంగా భావించాలని, ఆ దిశగా ఆరోగ్య పద్ధతులను మార్చుకోవాలని సూచించారు. ధ్యానం, ప్రాణాయామం, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని చెప్పారు. సంప్రదాయ పద్ధతులను పాటిస్తూనే సాంకేతికతను అందిపుచ్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చనని పేర్కొన్నారు. కేంద్ర సహకారం, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఏపీని దేశంలోనే నం.1 స్థానంలో నిలుపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంజీవని కార్యక్రమంపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రశంసలు కురిపించారు. వైద్యం కోసం ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితిని తగ్గిస్తూ, ఆరోగ్య సేవలను ఇంటి ముందుకు తీసుకొచ్చేలా రూపొందించిన ఈ ప్రాజెక్టు అద్భుతమైన ఆలోచన అని కొనియాడారు. ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య వివరాలను నమోదు చేసి సమగ్ర ఆరోగ్య రికార్డులను రూపొందించడం ఎంతో ఆకట్టుకుందని, దీనిని జాతీయ స్థాయిలో అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తామని నడ్డా ప్రకటించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ సీసీబీలతో రాష్ట్రవ్యాప్తంగా 500 పడకలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం ఈ బ్లాక్‌ల నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని, కేవలం రూ.28 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర వాటా నిధులు కేటాయించి రూ.250 కోట్లతో వీటి నిర్మాణం చేపట్టామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన చేతుల్లో ఉందని, చంద్రబాబు విజన్, నిబద్ధత కలిగిన నాయకుడని నడ్డా ప్రశంసించారు. ఉమ్మడి, విభజిత రాష్ట్రం అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర మరువలేమని, ఇప్పుడు కొత్త ఏపీని సృష్టిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ముందస్తుగా వ్యాధులను గుర్తించడం, నివారణ, మెరుగైన చికిత్సతో పాటు అందుబాటు ధరల్లో వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కేంద్రం నుంచి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. వంటశాలే ఫార్మసీ-ఆహారమే ఔషధం అని చంద్రబాబు చెప్పిన మాటలు అక్షరాలా నిజమని నడ్డా పేర్కొన్నారు.

### నడ్డాతో బాబు మర్యాదపూర్వక భేటీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అమరావతికి విచ్చేసిన కేంద్ర మంత్రి నడ్డాను సీఎం చంద్రబాబు తన నివాసానికి ఆహ్వానించారు. సీఎం నివాసానికి చేరుకున్న జేపీ నడ్డాకు చంద్రబాబు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సాధారణంగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఇది పూర్తిగా మర్యాదపూర్వక సమావేశమేనని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. కేంద్రంలో, రాష్ట్రంలో మిత్రపక్ష ప్రభుత్వాలు కొలువుదీరిన నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర మంత్రుల మధ్య ఇలాంటి సమావేశాలు జరగడం సాధారణమే. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు జేపీ నడ్డా ఆయన నివాసానికి వెళ్లారు. అధికారిక కార్యక్రమాల నిమిత్తం రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రితో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు, విజయవాడలో శనివారం జరిగిన కార్యక్రమంలో జేపీ నడ్డా, చంద్రబాబు కలిసి రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల విలువైన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే ఇలాంటి అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

## మనస్పర్థలు వివాదాలుగా మారకూడదు

(మొదటి పేజీ తరువాయి)

ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని వేగంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీని ఇప్పటివరకు 21సార్లు కలిసినట్లు గుర్తుచేశారు. ద్వైపాక్షిక వాణిజ్యంలో అంతరాన్ని తగ్గించటం తమకు ఎంతో కీలకమని ప్రధాని మోదీ తెలిపారు. మలేషియా, వియత్నాం, యూఏఈ, ఇథియోపియా పాలకులతో కూడా ప్రధాని మోదీ వేర్వేరుగా సమావేశమై క్రిటికల్ మినరల్స్, ఇంధనం, ఆహార భద్రత తదితర అంశాలపై చర్చించారు.

## నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుదాం

(మొదటి పేజీ తరువాయి)

(దేశాలు) తీసుకొనే నిర్ణయాలను కిందిభాగంలో ఉండే వాళ్లు అనుసరిస్తున్నారు. దీనిని మార్చాలి. ఈ పిరమిడ్ స్థానంలో భాగస్వామ్య వేదికను ఏర్పాటు చేయాలి. విధాన నిర్ణయాలు తీసుకోవటంలో అందరికీ భాగస్వామ్యం ఉండాలి. ప్రస్తుతం అనేక అంతర్జాతీయ సంక్షోభాలు, ఘర్షణలకు దక్షిణార్థ గోళంలోని దేశాలు బాధితులుగా ఉన్నాయి. మనవికాని నిర్ణయాలకు మనం ప్రభావితం అవుతున్నాం. ఈ పరిస్థితి ఇకపై కొనసాగకూడదు. దక్షిణార్థగోళ దేశాలు విధాన నిర్ణేతలుగా ఎదగాలి' అని మోదీ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో బ్రిక్స్ కూటమి ఎంతో ప్రభావవంతంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. కూటమి మరింత బలపడేలా వచ్చే 20 ఏళ్ల కాలానికి ఉపయోగపడేలా సంస్కరణలు చేపట్టాలని సూచించారు. కూటమి దేశాల మధ్య మరింత సమన్వయం కోసం 'త్రయోకా' వ్యవస్థను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. 'బ్రిక్స్‌లో అధ్యక్ష హోదా ఏటా మారుతుంది. దీనికి విఘాతం కలగకుండానే త్రయోకా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఇందులో భాగంగా గత ఏడాది అధ్యక్షత వహించిన దేశం, ప్రస్తుతం అధ్యక్ష హోదాలో ఉన్న దేశం, వచ్చే ఏడాది అధ్యక్ష బాధ్యతలు చేపట్టే దేశాల మధ్య ప్రత్యేక సమాచార అనుసంధానత ఉండాలి. కూటమి చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను ఈ మూడు దేశాలు పరస్పరం పంచుకొని.. తర్వాతి ఏడాది కోసం ఉత్తమమైన కొత్త ఎజెండాను రూపొందించాలి' అని సూచించారు. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వాణిజ్య నౌకలపై దాడులు జరిగి నావికులు మరణిస్తుండటంపై ప్రధాని ఆందోళన వ్యక్తంచేశారు. అంతర్జాతీయ వాణిజ్యం సజావుగా సాగాలంటే నావికుల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఇందుకోసం 'సీఫేరర్స్ ఎమర్జెన్సీ సపోర్ట్ నెట్‌వర్క్'ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీని ద్వారా సముద్రాల్లో ప్రమాదంలో ఉన్న నావికుల నుంచి సందేశం రాగానే సమీపంలోని దేశాలు తక్షణం స్పందించి రక్షణ చ ర్యలు చేపట్టం బాధ్యతగా మారుతుందని తెలిపారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలకు ఇదే సరైన సమయమని ప్రధాని పునరుద్ఘాటించారు. ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రమఫోసా, మలేషియా ప్రధాని అన్వర్, ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటో, అబూదాబి యువరాజు అల్ నహ్యాన్, ఈజిప్టు అధ్యక్షుడు ఎల్ సిసి తదితరులు పాల్గొంటున్నారు. భారత్ మంటపంలో తమిళనాడులోని చారిత్రక రామనాథస్వామి ఆలయ నమూనాతో ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై ఈ నాయకులకు మోదీ స్వాగతం పలికారు. వారికి శనివారం రాత్రి తృణధాన్యాలతో చేసిన పసందైన భారతీయ వంటకాలతో విందు ఇచ్చారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా తపాలా విభాగం రెండు ప్రత్యేక పోస్టల్ స్టాంపులను విడుదల చేసింది.

## బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టామని తెలిపారు. బెంగుళూరు, ముంబై, ఢిల్లీ మాదిరిగా హైదరాబాద్ మహా నగరపాలిక సంస్థ చట్టంలో సెక్షన్లు తగ్గించే ప్రణాళిక చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్ విస్తరణ పెద్ద ఎత్తున జరుగుతోందని, రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా మరింత సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం తీసుకువచ్చినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ గత వైభవాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపొందించుకుని ముందుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నట్లు మంత్రి శ్రీధర్? బాబు తెలిపారు. లక్ష్య సాధనకు హైదరాబాద్ మరింత అధునాతనంగా అంతర్జాతీయ స్థాయికి చేరాలని అన్నారు. ప్రపంచ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్ ఎదగాలన్నారు. పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించే స్థాయికి మనం ఎదగాలని పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ నినాదంతో రాష్ట్ర అభివృద్ధికి చర్యలున్నాయని గుర్తు చేశారు.క్యూర' తెలంగాణ ఆర్థిక ప్రగతికి అత్యంత కీలక ప్రాంతమని, రాష్ట్ర విస్తీర్ణంలో చిన్నదైనా తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో క్యూర్ పాత్ర పెద్దదని శ్రీధర్ బాబు వివరించారు. 2025-26లో తెలంగాణ జీఎస్‌డీపీ రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, క్యూర్ పరిధిలో 10.7 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ సేవా రంగానికి సంబంధించి 68.6 శాతం వృద్ధి నమోదైందని అన్నారు. సేవా రంగం, పెట్టుబడులు, ఉపాధికి ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ ఉందని అన్నారు. క్యూర్ పరిధి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు ఆర్థిక ఉత్పత్తిలో తొలి 3 స్థానాల్లో ఉన్నాయన్నారు. క్యూర్ ప్రాంతంలో పరిపాలన వ్యవస్థను భవిష్యత్ అవసరాల మేరకు పునర్నిర్మించాలన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం: బూరుగు కృష్ణారెడ్డి

చౌటుప్పల్, (వార్తా వేదిక సూర్య):

చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి శనివారం అమరజీ వి కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక గొప్ప నాయకుడని, ప్రజల సమస్యలను లోతుగా అర్థం చేసుకున్న మేధావి అని అన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థుల హక్కుల కోసం పోరాడారు, ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం పోరాడి అరెస్ట్ అయిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి





## పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12(వార్త వేదిక సూర్య)**

హైదరాబాద్ నారాయణగూడ లోని పద్మశాలి భవన్ రాజమహల్లాలో ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు ఆధ్వర్యంలో ఘనంగా సంఘం కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పదవులు, బాధ్యతలు చేపట్టిన పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్లు మరియు ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించి అభినందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ..సమాజ అభివృద్ధి, సంక్షేమం, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో పద్మశాలి సమాజం మరింత ముందుకు సాగేందుకు నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన వారిని అభినందించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు, సమాజం తరఫున వారికి మద్దతు, ప్రోత్సాహం అందించడమే ఈ సన్మాన కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు ఉన్నారు.

## పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తాను : అధ్యక్షులు - మంద జగన్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12(వార్త వేదిక సూర్య)**



సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మంద జగన్‌ను సంఘం నాయకులు, సభ్యులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, సభ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సంఘంలోని ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతూ, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని మంద జగన్ తెలిపారు. తన ఎన్నిక సందర్భంగా సన్మానించి, అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేదల సంక్షేమమే లక్ష్యం.. వైద్య సహాయానికి ప్రాధాన్యం ఎమ్మెల్యే - పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 12(వార్త వేదిక సూర్య)**



పేద, నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించేందుకు నిత్యం తమ వంతు కృషి చేస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ పాల్గొని 42 మంది లబ్ధిదారులకు సుమారు రూ.18 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు తీవ్ర ఆర్థిక భారంగా మారుతున్నాయని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ, రాసూరి సునీత, కోఆర్డినేటర్ రాజ్ సుందర్, బెజ్జంకి రాజేష్, మేడిశెట్టి బాలాజీ, సుంకు రామచందర్, సునీల్, శ్రీనివాస్, శైలేందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**మంథని, సెప్టెంబర్ -12 ( వార్త వేదిక సూర్య )**

హైదరాబాద్‌లోని రాజమౌల లో గల పద్మశాలి భవన్‌లో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం, అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా ఎన్నికైన పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన వొడ్నాల శ్రీనివాస్ను పద్మశాలి సంఘం నాయకులు, కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పద్మశాలి సంఘం ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు సేవలందిస్తున్న నూతన ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీరభద్ర అనిల్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్ గూడెం వెంకటరమణ, ఎల్. రమణ, గుండు సుధారాణి, పెద్దపల్లి జిల్లా చైర్మన్ వలస నీలయ్య, మాజీ సర్పంచ్ మేముని వెంకటటేస్వామి, సర్పంచ్ నాగుల రాజయ్య, మాజీ



సర్పంచ్ రామ్ రామ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై వొడ్నాల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన పద్మశాలి సంఘం నాయకులకు, కార్యక్రమంలో పాల్గొన్న కుల బాంధవులకు వొడ్నాల శ్రీనివాస్ కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

# డిజిటల్ క్రాప్ సర్వేలో ఉద్యాన పంటల వివరాలను నమోదు చేయాలి



గడ్డం శ్యాం ప్రసాద్

**పెద్దపల్లి సెప్టెంబర్ -12 ( వార్త వేదిక సూర్య )**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమాన్ని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ శనివారం పరిశీలించి, సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన రైతులందరూ వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించి తమ పంటల వివరాలను యాప్‌లో ఖచ్చితంగా నమోదు చేయించుకోవాలని డీఎచ్ఎస్ఓ సూచించారు.

డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా జిల్లాలో సాగు చేస్తున్న పంటలపై ఖచ్చితమైన సమాచారం అందుబాటులోకి వస్తుందని దీని ఆధారంగా భవిష్యత్‌లో మెరుగైన పథకాలు, సబ్సిడీలు అమలు చేయడం, రైతుల డిమాండ్‌కు అనుగుణంగా కొత్త పంటలు మరియు కొత్త రకాలను పరిచయం చేయడం, మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం సాధ్యమవుతుందని తెలిపారు.

ప్రత్యేకంగా ఎర్ర మిరప, కూరగాయలు, పసుపు, పూలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ తదితర ఉద్యాన పంటల వివరాలను తప్పనిసరిగా డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయాలని సూచించారు. ఉద్యాన పంటల విస్తీర్ణంపై ఖచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటే భవిష్యత్ ప్రణాళికలు మరియు ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా చేపట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నకల్వల గ్రామ సర్పంచ్ శ్రావంతి రమేష్, ఉద్యానవన విస్తరణ అధికారి మహేష్, వ్యవసాయ శాఖ సర్వే వాలంటీర్ హరీష్, రైతులు పాల్గొన్నారు.

# మంథని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి

### 24గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి7గంటల కరెంటు విద్యుత్ డి.ఈ కి వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు-రైతులు

**మంథని, సెప్టెంబర్ -12 ( వార్త వేదిక సూర్య )**

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు గోస బీజేపీ భరోసా కార్యక్రమం లో భాగంగా శనివారం మంథని పట్టణంలో ని అంబేద్కర్ చౌక్ వద్ద రైతులతో కలసి బీజేపీ నాయకులు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్లా నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ... రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతు గోస కనిపించడం లేదా, 24గం కరెంటు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 7గంటల కరెంటు ఇవ్వలేని పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ధోరణి అర్థం అవుతుంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం లో రైతులు నీళ్ల కోసం ధర్నా చేయడం సిగ్గు చేటు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు వెంటనే రాజీనామా చేయాలనీ, బీజేపీ పాలిత ప్రాంతాలను చూసి సిగ్గు తెచ్చుకోవాలి అన్నారు. వెంటనే రైతులకు 24గంటల నాణ్యమైన కరెంటు అందించాలని లేదంటే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.





అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపక సత్యప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము, నియోజకవర్గ కో కన్వీనర్ నంపెల్లి రమేష్,మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, సబ్బాని సంతోష్,కొయ్యడ సతీష్, పగే రంజిత్, కొంద్రు లక్ష్మణ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఎల్కా సదానందం,సీనియర్ నాయకు రాపర్తి సంతోష్,మట్ట శంకర్, మల్లారపు అరుణ్,చిలువేరు సతీష్,విశ్వాతేజ,సామల అశోక్, భానుప్రకాశ్, తొట్ల రాజు, రైతులు రమేష్, శ్రీనివాస్,రాజు,ఓదెలు, వెంకటేష్, రాముర్తి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించడమే ఎస్ఐఆర్ లక్ష్యం



### - సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

**రామగిరి, సెప్టెంబర్ -12 ( వార్త వేదిక సూర్య )**

ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అవకతవకలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కొనసాగించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రధాన లక్ష్యమని రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఓటరు వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలు, ధ్రువపత్రాలను సమర్పించి వివరాలను సరి చేసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా హియరింగ్‌కు హాజరై అవసరమైన పత్రాలను సమర్పించాలని కోరారు. ఇంటి పేరు, ఓటరు పేరు, వయస్సు తదితర వివరాల్లో తేడాలు ఉన్నవారు సంబంధిత ఆధారాలను సమర్పించి వివరాలను సరి చేసుకోవాలని సూచించారు. అలాగే 2002 నాటి ఓటరు జాబితాలో తమ కుటుంబ సభ్యుల వివరాలను మ్యాపింగ్ చేసుకోవాలని తెలిపారు. నోటీసులకు స్పందించకుండా, నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలు సమర్పించకపోతే ఓటరు జాబితాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత ఆధారాలు, అవసరమైన సర్టిఫికెట్లు, ఫారంతో హాజరుకావాలని అధికారులు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. గ్రామసభలో ఓటర్లు అడిగిన పలు సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఓటరు వివరాల సవరణ, అవసరమైన ధ్రువపత్రాలు, హియరింగ్ ప్రక్రియ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## రాజీ మార్గమే సరియైన మార్గం : సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

**మంథని, సెప్టెంబర్ -12 ( వార్త వేదిక సూర్య )**

మంథని కోర్టు ప్రాంగణం లో శనివారం జాతీయ లోక్ అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ రాజీ మార్గమే సరియైన మార్గం అని,పరస్పర అంగీకారంతో కేసుల పరిష్కారం చేసుకొని సమయాన్ని అధా చేసు కోవాలని, దీని ద్వారా తీవ్ర మైన నేరాలకు సంబంధించిన కేసులు త్వరగా పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి, ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, ఏపీపీ అర్ధ కుమార్, ఎజీపీ ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు రగొత్తం రెడ్డి, సువర్ణ చంద్ర శేఖర్, కటకం శ్రీనివాస్, శశి భూషణ్ కాచే,అశోక్ రెడ్డి, వ్యాస్, మంథని ఎస్ ఐ సందీప్, బ్యాంక్ అధికారులు, కక్షి దారులు, పోలీసు సిబ్బంది, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 ( వార్త వేదిక సూర్య ) :**



పట్టణ సమస్యలకు పరిష్కార మార్గంగా, సమసమాజ నిర్మాణానికి ఒక సాధనంగా, స్వీయ నిర్వహణ మరియు ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి వేదికగా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ప్రతినిధులు తెలిపారు.పౌర సమాజం యొక్క సమిష్టి అభిప్రాయాలను ప్రతిబింబించే వేదికగా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యక్ష ప్రజాస్వామ్యాన్ని ఆచరణలో పెట్టేందుకు కొన్ని సంవత్సరాలుగా కొనసాగిన ప్రయత్నాల అనంతరం, ఎటువంటి ఆర్థిక లావాదేవీలకు ఆస్కారం లేకుండా డా. రావు వి.బి.జె. చెలికాని ఆధ్వర్యంలో 2007లో యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ త్రివిభజన అనంతరం ఏర్పడిన లోటుపాట్లపై సభ్యులతో చర్చించి, ముఖ్యంగా కోర్ అర్బన్ 2026 ప్రతిపాదనను దృష్టిలో పెట్టుకుని సమాఖ్య కార్యవర్గాన్ని పునరుద్ధరించి, పునర్వ్యవస్థీకరించారు. ఈ మేరకు అల్వాల్‌లో నిర్వహించిన సభలో సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో డా. రావు వి.బి.జె. చెలికాని గౌరవాధ్యక్షులుగా, సీతారాం ధూళిపాల రాష్ట్ర అధ్యక్షులుగా, డా. సాయి రవి శంకర్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాప్టర్ అధ్యక్షులుగా అడ్వకేట్ బాబ్జీ యానా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాప్టర్ అధ్యక్షులుగా ఈ. రమణ, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చాప్టర్ అధ్యక్షులుగా సాగరం శ్రీధర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రొ. టి. ప్రభాకర్ రెడ్డి, ప్రొ. పి. మోహన్ రావు, వి.వి. రావు, సి.ఎస్.ఎన్. శర్మ; ప్రధాన కార్యదర్శిగా ఆర్.ఎస్.వి. బద్రీనాథ్; ఆర్గనైజింగ్ సెక్రటరీగా పతూరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.గ్రేటర్ హైదరాబాద్ చాప్టర్ సహాధ్యక్షులుగా అశ్విన్ కుమార్.పి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.ఎల్. మహేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శిగా సయ్యద్ ఖలీద్ షా, రాష్ట్ర కార్యదర్శులుగా అశ్విన్ కుమార్ నల్లారి, రాజేష్ కోటా ఎన్నికయ్యారు. కేంద్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా అనురాగ్ కందాల, కన్నెగంటి అనురాధ, ఎల్. శ్రీలత తదితరులు ఎన్నికయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ శాఖకు అజయ్ కుమార్ మర్యాల, జయవేలన్ ఉమాకాంత్, బలరాం, ఎ. శారద, పి.వి. నవీన్, పెనుమర్తి చిన్మయి తదితరులు బాధ్యతలు స్వీకరించారు.

కేంద్ర కార్యనిర్వాహక సభ్యులుగా జి.ఆర్.ఎస్. ప్రసాద్ రావు, శివలాల్, శర్మ, మామిడి సంపత్ రెడ్డి, వి. మహేందర్ రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గం పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేస్తూ పనిచేయడంతో పాటు, స్థానిక పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తుందని ప్రతినిధులు తెలిపారు.

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులతో సమీక్ష

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు నూతనంగా ఎంపికైన అధ్యక్షులు, కార్యదర్శులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ స్థాయిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు, కార్యదర్శులకు డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షులు, కార్యదర్శులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, డివిజన్లలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 116
ఆదివారం 13 సెప్టెంబర్ 2026

# జగ్గారెడ్డిని కలిస్తే సమస్య తీరుతుందనే నమ్మకం తో పది రోజులు కష్టపడి త్రెడ్ ఆర్ట్ తో చిత్రపటాన్ని గీసిన విద్యార్థిని భవాని

**- తన తల్లిదండ్రులకు చెందిన రెండున్నర ఎకరాల భూమి సమస్య రెవెన్యూ అధికారుల వద్ద ఉందని, అది పూర్తయితే ఆగిపోయిన తన చార్టెడ్ అకౌంటెంట్ చదువు కొనసాగిస్తానని జగ్గారెడ్డి కి వివరించిన భవానీ**

**- జగ్గారెడ్డి కి చిత్ర పటాన్ని బహూకరించిన భవానీ... సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి మీ సమస్యలను పరిష్కరిస్తానన్న జగ్గారెడ్డి**



సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 12:

చదువుకోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చాయి. కుటుంబానికి ఉన్న రెండున్నర ఎకరాల భూమి సమస్యల్లో చిక్కుకోవడంతో చదువు కొనసాగించాలా? ఆపేయాలా? అన్న సందిగ్ధంలో పడింది రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన శివాని. అయితే సమస్యను పరిష్కరించుకుని తన చదువును కొనసాగించాలనే పట్టుదలతో ముందడుగు వేసిన ఆమె కథలో కళ కూడా ఒక భాగమైంది. కప్పాడ్ గ్రామానికి చెందిన శివాని మోడల్ స్కూల్‌లో చదువుకుంది.



ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ కోర్సు చదువుతోంది. ఇప్పటికే ఫస్ట్ లెవల్ పూర్తి చేసింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటోంది. భవాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ముగ్గురు ఆడపిల్లలున్న కుటుంబంలో ఒకవైపు బీటెక్ పూర్తి చేసిన అక్క భవాని వివాహం, మరోవైపు తన చదువు కొనసాగించడం కోసం ఆ భూమే ప్రధాన ఆధారం. అయితే ఆ భూమి గత 12 సంవత్సరాలుగా వివాదంలో ఉండటంతో విక్రయించలేని పరిస్థితి ఏర్పడింది. సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.

**చదువు ఆపేయాలని తండ్రి సూచించినా...**

ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇక చదువు మానేయాలని తండ్రి శివానికి సూచించారు. కానీ చదువును మధ్యలోనే ఆపేయడం ఆమెకు ఇష్టం లేదు. భూమి సమస్య పరిష్కారమైతే వచ్చిన డబ్బుతో తన చదువును కొనసాగించవచ్చని భావించింది. తన సమస్యకు పరిష్కార మార్గం చూపగలరని భావించి జగ్గారెడ్డిని కలవాలని నిర్ణయించుకుంది. జగ్గారెడ్డిని కలిసినప్పుడు తనవంతుగా ఏదైనా బహుమతి ఇవ్వాలని అనుకుంది. చిన్నప్పటి నుంచే ఆర్ట్‌పై ఆసక్తి ఉన్న భవాని, ఏదైనా ప్రత్యేకమైన కళను నేర్చుకుని స్వయంగా బహుమతి తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం ఇంటర్నెట్ ద్వారా ఫీజు చెల్లించి థ్రెడ్ ఆర్ట్ (ధారలతో చిత్రం) తయారీని నేర్చుకుంది.

**పది రోజుల పాటు శ్రమించి...**

థ్రెడ్ ఆర్ట్ నేర్చుకున్న అనంతరం ఏకంగా పది రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది. చిత్రం సిద్ధమైంది. కానీ దాన్ని జగ్గారెడ్డికి ఎలా అందించాలన్నది మరో ప్రశ్నగా మారింది. చివరకు తన గ్రామానికి చెందిన పరిచయస్తుల ద్వారా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్ లను సంప్రదించింది. వారి సహకారంతో శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసే అవకాశం లభించింది. తాను పది రోజుల పాటు కష్టపడి రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని జగ్గారెడ్డికి అందించింది.

**చిత్రం వెనుక ఉన్న అసలు కథ తెలుసుకున్న జగ్గారెడ్డి**

భవాని అందించిన చిత్రపటాన్ని స్వీకరించిన జగ్గారెడ్డి, ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి ఆర్ట్ ఎలా నేర్చుకుంది, ప్రస్తుతం ఏం చదువుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన కుటుంబ పరిస్థితిని శివాని వివరించింది. తల్లిదండ్రులకు ఉన్న రెండున్నర ఎకరాల భూమి వివాదంలో ఉందని, రెవెన్యూ అధికారుల వద్ద సమస్య పెండింగ్‌లో ఉందని తెలిపింది. ఆ భూమి సమస్య పరిష్కారమైతే తాను తిరిగి చదువును కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకుంటానని జగ్గారెడ్డికి వివరించింది.

భవాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి స్పందిస్తూ, భూమి సమస్యపై కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువు మధ్యలో ఆగిపోకుండా ముందుకు సాగాలని భవానిని ప్రోత్సహించారు. ఒక చిత్రపటం ఇచ్చేందుకు వచ్చిన భవాని... తన జీవితానికి దారి చూపించే భరోసాతో తిరిగి వెళ్లింది.

ఆమె చేతిలోని థ్రెడ్ ఆర్ట్ ఒక బహుమతే కావచ్చు. కానీ దాని వెనుక ఉన్న చదువుకోవాలనే తపన, కుటుంబాన్ని నిలబెట్టాలనే బాధ్యత, సమస్యను పరిష్కరించుకోవాలనే పట్టుదల ఈ కలయికను ప్రత్యేకంగా నిలిపాయి.






## పత్తికుంట చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ పరిధిలోని పత్తికుంట చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమం సాఫీగా, ప్రశాంతంగా జరిగేందుకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. చెరువు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు, బారికేడ్లు, భద్రతా ఏర్పాట్లను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బల్దియా, పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రకాష్ గౌడ్ సూచించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, భక్తుల భద్రతకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ఓటర్ల సవరణ కేంద్రం 323ను పరిశీలించిన తహసీల్దార్

నాంపల్లి సెప్టెంబర్ 12(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల పోలింగ్ కేంద్రం నంబర్ 323ను ప్రత్యేక ప్రచార దినోత్సవం సందర్భంగా నాంపల్లి తహసీల్దార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియను తహసీల్దార్ సమీక్షించారు. కొత్త ఓటర్ల నమోదు (ఫారమ్-6), సవరణలు, మార్పులు చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ సమక్షంలో బిఎల్ఓ (దీూా) సిబ్బంది స్వీకరించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు బిఎల్ఓ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయ మార్గంలో పయనిద్దాం

**- 2వ వర్ధంతి సందర్భంగా నాంపల్లి లో సిపిఎం ఆధ్వర్యంలో ఘన నివాళి**

నాంపల్లి సెప్టెంబర్ 12(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం సీపీఐ(ఎం) అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిదాత కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యాలయంలో సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి లి మాట్లాడుతూ, సీతారాం ఏచూరి గారు జీవితాంతం కార్మికులు, కర్షకులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. భారతదేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రజా ఐక్యతను నిర్మించడంలో సీతారాం ఏచూరి గారు కీలక పాత్ర పోషించారని తెలిపారు. పార్లమెంటరీ రాజకీయాలతో పాటు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలు మరియు విద్యార్థుల సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయడమే సీతారాం ఏచూరి గారికి నిజమైన నివాళి అని నాయకులు అన్నారు. సీతారాం ఏచూరి గారు చూపిన ప్రజా పోరాటాల మార్గంలో పయనిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి ఆశయాలను సాధిద్దాం! లిఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొమ్ము హరి కృష్ణ, కష్పాక చంటి, సైదులు, రాజు తదితరులు పాల్గొన్నారు



## డ్రోన్ సిటీ అభివృద్ధికి ఐఐటీ హైదరాబాద్‌తో ఏపీడీసీ ఒప్పందం

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య సెప్టెంబరు 12:

ఆంధ్రప్రదేశ్‌లో డ్రోన్ సిటీ, డ్రోన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ డ్రోన్స్ కార్పొరేషన్ (ఏపీడీసీ), ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన టిహాన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి సమక్షంలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. డ్రోన్ పరిశోధన, కృత్రిమ మేధ, స్వయంచాలక వ్యవస్థలు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల్లో టిహాన్ సాంకేతిక సహకారం అందించనుంది. ఈ భాగస్వామ్యంతో రాష్ట్రంలో డ్రోన్ పరిశ్రమ అభివృద్ధికి ఊతం లభించనుంది.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి- ఎస్ఐ..సంపత్

గట్టుప్పల. సెప్టెంబర్ 12.వార్త వేదిక సూర్య:



వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవలని గట్టుప్పల పోలీస్ స్టేషన్ వద్ద గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్ఐ సంపత్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులకు అవగాహన కల్పించారు. గణేష్ మండపాల ఏర్పాటు విషయంలో పోలీసుల అనుమతులు, విద్యుత్ భద్రత, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం, శబ్ద కాలుష్య నిబంధనలు పాటించడం వంటి అంశాలపై నిర్వాహకులకు సూచనలు చేశారు. విగ్రహాల ప్రతిష్టాపన నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలీసు సిబ్బంది గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు

## గుర్తింపు సంఘాల పదవీకాలం ముగిసింది

**ప్రతి యూనియనుకు సమాన హోదా కల్పించాలి**

**అర్జీ త్రీ ఏపీఏ జీఎంలకు టీబీజీకేస్ వినతి**

రామగిరి, సెప్టెంబర్ -12 ( వార్త వేదిక సూర్య )





సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీల పదవీకాలం ఈనెల 8వ తేదీన ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించేంతవరకు సింగరేణిలోని అన్ని యూనియన్లకు కమిటీల నిర్వహణ మరియు ఇతర అంశాలలో సమాన అవకాశాలు కల్పించాలని కోరుతూ ఆర్ జి 3

డివిజన్ జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గారికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సూచన మేరకు అర్జీ త్రీ, ఏపీఏ సెంట్రల్ కమిటీ, డివిజన్ కమిటీ, పిట్ కమిటీల నాయకులు శనివారం సాయంత్రం జి ఎం కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగెల్లి సాంబయ్య గారు మాట్లాడుతూ

2023 డిసెంబర్లోనే ఆర్ఎల్సి నేతృత్వంలో రెండు సంవత్సరాలకాల పరిమితితో ఎన్నికలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన సంఘాలు వివిధ కారణాల చేత 9 నెలలు ఆలస్యంగా గెలుపొందిన పత్రాన్ని సైతం రెండు సంవత్సరాల పరిమితితోనే తీసుకున్నారని వివరించారు. ఈ లెక్కన ఏఐటియుసి ,ఐఎన్టీయూసీ సంఘాలు రెండు సంవత్సరాల 9 నెలల పాటు కార్మికులకు ప్రాతినిధ్యం వహించాయని గుర్తు చేశారు.

ఇట్టి విషయమై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి గారు మరియు సింగరేణిలోని మరో రెండు యూనియన్లు సైతం ఆర్.ఎల్.సి మరియు సింగరేణి సి అండ్ ఎం డి మరియు డైరెక్టర్ పా గారికి వినతి పత్రం సైతం అందజేశారు. అంతేకాకుండా వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టులో ఫీల్ దాఖలు చేయగా కేసు విచారణకు స్వీకరించారని ఈనెల 22న వాదనలు జరగనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈసంపల్లి రమేష్ సెంట్రల్ కమిటీ నాయకులు గట్టు శ్రీనివాస్ పాశం శ్రీనివాస్ రెడ్డి బోయినపల్లి శ్రీకాంతరావు, ఎల్ పి ఫిట్ సెక్రెటరీ వివి గౌడ్, సిహెచ్పి ఇన్చార్జ్ బుద్దే ఉదయ్,ఓసి టు అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ వీరగోని సంతోష్ గౌడ్ డివిజన్ కమిటీ నాయకులు అల్లంతిరుపతి దాసరి మల్లేష్ పూసాల శేఖర్, మాదాసి చంద్రయ్య,దద్దెడ చంద్రశేఖర్, దూల కంటి రాఘవరెడ్డి,కొప్పుల సురేష్, పెరిక రమేష్ ,టి వెంకటేష్ టి కుమార్, సుధాటి సుగుణాకర్ రావు, చింతపట్ల సతీష్ నీలం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి



**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య**

గట్టుప్పల సెప్టెంబర్ 12.వార్త వేదిక సూర్య:

సీపీఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిదాత కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎం) గట్టుప్పల మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు చాపల మారయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారు జీవితాంతం కార్మికులు కర్షకులు పేదలు సామాన్య ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. భారతదేశంలో లౌకిక, ప్రజాస్వామ్య, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ప్రజా ఐక్యతను నిర్మించడంలో సీతారాం ఏచూరి గారు కీలక పాత్ర పోషించారని తెలిపారు.

పార్లమెంటరీ రాజకీయాలతో పాటు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలు మరియు విద్యార్థుల సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేయడమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అని నాయకులు అన్నారు. సీతారాం ఏచూరి గారు చూపిన ప్రజా పోరాటాల మార్గంలో పయనిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి ఆశయాలను సాధిద్దాం ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ ఖమ్మం రాములు కర్నాటి వెంకటేశం వల్లూరి శ్రీశైలం రావుల నరసింహ పెద్దగాని నరసింహ భీమనపల్లి కనకయ్య నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి పసుపుల చెన్నయ్య నల్లవెల్లి బిక్షం బోయపల్లి పుల్లయ్య రేవెల్లి సైదులు బుచ్చయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలి





## నాగర్‌కర్నూల్



### సజీవ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య )

నాగూర్ శాస్త్రిబిస్లీ జూనియర్ జీవిత చరిత్రపై తల్లిదండ్రులు నాగూర్ ఐజాక్ రామ్, వందన లు రచించిన పుస్తకాన్ని శనివారం హైదరాబాద్ రోడ్లో జరిగిన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ క్రైస్తవ ప్రసంగీకులు ఎడ్వర్డ్ డబ్ల్యూ రౌస్ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. ప్రభువు సేవ వల్ల డాక్టర్ చికిత్స తో నాగూర్ శాస్త్రి బిస్లి ఆరోగ్యవంతుడై తిరిగి ప్రభువు సేవకుడు కావడం ఎంతో అదృష్టమని అన్నారు. ఆయన జీవిత చరిత్రను అందరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పాస్టర్ అష్కనజ్, నల్గొండ జిల్లా పాస్టర్ లు లాజరస్, మోజస్, సాల్మన్, సమర్పన్ కుమార్, జాన్ బాబు, జయచంద్ తదితరులు పాల్గొన్నారు 06

### గణేష్ ఉత్సవ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాలను నిర్వహించనున్న నిర్వాహకులందరికీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి గణేష్ ఉత్సవ నిర్వాహకులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా, పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు డీఎస్పీ స్పష్టంగా తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు నిర్వాహకులు సహకరించాలని కోరారు. అలాగే శాంతి భద్రతలు మరియు ప్రజా క్రమాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె. శివ రామ్ రెడ్డి డిఎస్పీ నల్గొండ, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నల్గొండ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి , నల్గొండ వన్ టౌన్ ఎస్. ఐ లు జి ముత్తయ్య,, జె సైదులు, నల్గొండ టూ టౌన్ ఎస్. ఐ సైదా బాబు., నల్గొండ రూరల్ ఎస్ ఐ శివ ప్రసాద్, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, శాంతి కమిటీ సభ్యులు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### డిండి ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలి

**ఎర్రవెల్లి, గోకారం, ఉల్పర, అజిలాపూర్ గ్రామాలను ముంపు నుంచి కాపాడాలి**

**పాలమూరు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు జేఏసీ పోరాటం**

(వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 12 )



నాగర్ కర్నూల్: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక గాంధీ పార్కులో ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సాధన సత్యాగ్రహ దీక్ష రైతులు, ప్రజాస్వామికవాదుల సహకారంతో విజయవంతమైంది.

జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ మొసలి శ్యాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేందర్ రెడ్డి, రాఘవాచారి, నాగం శశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు పాలమూరు ప్రాజెక్టులు, రైతుల సమస్యలపై సోయి లేదా అని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లాకు నీటి తరలింపు పేరుతో పాలమూరు రైతులకు అన్యాయం జరుగుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. డిండి ప్రాజెక్టు పేరుతో పాలమూరు ప్రాంతంలోని రైతులు, గ్రామాలు నష్టపోయే పరిస్థితిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, డిండి ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎర్రవెల్లి, గోకారం, ఉల్పర, అజిలాపూర్ గ్రామాలను ముంపునకు గురిచేసే చర్యలను వెంటనే నిలిపివేసి, ఆయా గ్రామాలను ముంపు నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రొఫెసర్ కోదండరాం సంఘీభావం

జల సాధన సత్యాగ్రహ దీక్షకు తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం ఫోన్ ద్వారా సంఘీభావం తెలిపారు. పాలమూరు జిల్లా రైతాంగం నీటి హక్కుల కోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం న్యాయమైనదని ఆయన పేర్కొన్నారు. రైతుల హక్కులు, పాలమూరు ప్రాంతానికి న్యాయం జరిగేలా విధాన మండలిలో ఈ అంశంపై ఖచ్చితంగా మాట్లాడి న్యాయం కోసం కృషి చేస్తానని ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు.

అజిలాపూర్‌కు పాదయాత్ర

డిండి ప్రాజెక్టు పనుల వల్ల ముంపు ముప్పును ఎదుర్కొంటున్న గ్రామాల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ఉల్పర నుంచి అజిలాపూర్ వరకు పాదయాత్ర నిర్వహించేందుకు జేఏసీ సిద్ధమవుతోంది.

పాలమూరు రైతాంగం హక్కుల కోసం, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. జల సాధన సత్యాగ్రహ దీక్షకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేసిన వేలాది మంది రైతులకు, ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు జేఏసీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొసలి శ్యాంప్రసాద్ రెడ్డి, వంగ లక్ష్మణ్ గౌడ్, సదానందం గౌడ్, కానుగు జంగయ్య, చెన్నకిష్టయ్య, బెక్కెం జనార్ధన్, తిమ్మప్ప, శ్రీనివాస్ నాయక్, టిజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### రైస్ మిల్లర్ల ఆందోళనకు సిఐటియు మద్దతు

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్రంలో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆగస్టు 11 నుండి జరుగుతున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం.డి సలీమ్, జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య తెలిపారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. రైస్ మిల్లర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమ్మెను నివారించాలని, రైస్మిల్ పరిశ్రమపై ఆధారపడ్డ అన్నిరకాల కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ ప్రభ్యుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని వారు అన్నారు.గత 5-6 సంవత్సరాలుగా ఎఫ్సిఐ, సిఎస్సి స్పెసిఫికేషన్లకు అనుగుణంగా సూపర్ఫైన్ క్వాలిటీ బియ్యం అందించే విధానం వల్ల మిల్లింగ్ సమయంలో షార్టేజ్, సార్టెక్స్, గ్రేడింగ్ తదితర కారణాలతో మిల్లర్లకు భారీగా నష్టాలు వస్తున్నాయని, క్వింటా ధాన్యానికి 15-20 శాతం వరకు లోటును మిల్లర్లే భరించాల్సి వస్తోంది. మరోవైపు సిఎంఆర్ బియ్యం సకాలంలో తీసుకోకపోవడంతో మిల్లులు పూర్తి సామర్థ్యంతో పనిచేయలేకపోతున్నారు. ప్రభుత్వం ధాన్యం కేటాయింపులు, మిల్లింగ్ సామర్థ్యం, నిల్వ సామర్థ్యం, సిఎంఆర్ బాధ్యతలు, బియ్యం స్వీకరణ గడువుల మధ్య సమన్వయం తీసుకురావాలని, ప్రతి క్రాప్కు సిఎంఆర్ బియ్యం స్వీకరణకు స్పష్టమైన గడువు, ప్రణాళిక ప్రకటించి, ఒక క్రాప్ పూర్తయ్యే విధంగా తగిన సమయం ఇచ్చిన తర్వాతే తదుపరి ధాన్యం కేటాయింపులు చేయాలని వారు కోరారు. నిర్ణయించిన గడువులో బియ్యాన్ని క్రమం తప్పకుండా స్వీకరిస్తూ 100 శాతం సిఎంఆర్ బియ్యం అందించేందుకు సిద్ధంగా ఉన్న మిల్లర్లపై అనవసర ఒత్తిడి, కఠిన చర్యలు, కేసులు పెట్టకుండా చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలి. ధాన్యం, సిఎంఆర్ లెక్కలు పారదర్శకంగా ఉండేలా చూడాలి. మిల్లింగ్ ఛార్జీని ప్రస్తుతం ఉన్న చార్జిపై రూ.150కు పెంచడంతో పాటు మిల్లర్లపై ఉన్న 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ భారాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైస్ మిల్లులు మూతపడటం వల్ల మిల్లర్లతో పాటు వాటిపై ఆధారపడి జీవిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది ఉద్యోగులు, కార్మికులు ఉపాధి కోల్పోతారని, రైస్ మిల్లు డ్రైవర్లు, దినసరి కూలీలు, గుమస్తాలు, ట్రాన్స్ఫోర్ట్ డ్రైవర్లు, ఇతర రైస్ మిల్లు ఆధారిత కార్మికులతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు కూడా ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి మిల్లర్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు వాటిపై ఆధారపడిన కార్మికులకు ఉపాధి, జీవనోపాధి కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని అన్నారు.విజిలెన్స్, పోలీస్ తనిఖీల పేరుతో మిల్లర్లలో నెలకొన్న భయాందోళనలను తొలగించి, సమస్యలను వేధింపులతో కాకుండా చర్చలు, సమన్వయంతో పరిష్కరించాలి. ప్రభుత్వం తక్షణమే రైస్ మిల్లర్లతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే మిల్లర్లు చేపట్టే తదుపరి ప్రజాస్వామ్యబద్ధమైన ఆందోళనలకు సిఐటియు సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని తెలియజేస్తుందని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, నాయకులు అద్దంకి నర్సింహ సలివొజు సైదాచారి, సుంకరబోయిన వెంకన్న పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాల కొనసాగింపే ఆయనకిచ్చే ఘన నివాళి



**సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య )

సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాల కొనసాగించే ఆయన కిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.శనివారం సిపిఎం జిల్లా కార్యాలయం దొడ్డి కొమురయ్య భవన్లో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు చెల్లాచెదురుగా ఉన్న బిజెపి యేతర పార్టీలన్నింటినీ ఐక్యం చేయడంలో ఇండియా కూటమికి శ్రీకారం చుట్టడంలో కీలకపాత్ర పోషించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప రాజకీయ ఆర్థికవేత్త , మార్క్సిస్టు, లెనినిస్ట్, ఒక సిద్ధాంత వేత్త సీతారాం ఏచూరిని కోల్పోవడం భారత రాజకీయాలకు తీరని నష్టం అని అన్నారు. గత 12 సంవత్సరాలుగా దేశాన్ని,దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మతోన్మాద ఎజెండాకు ఎదురు నిలిచి పోరాడుతూనే దేశంలో కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసే కృషిచేసిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి.అని అన్నారు.1970 దశకంలో విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించి. క్రమక్రమంగా విద్యార్థి యువజన సంఘాలకు జాతీయస్థాయిలో నాయకత్వం వహించి నాటి భారత ప్రధాని ఇందిరాగాంధీని అతి చిన్న వయస్సులో 1983లో ఎదురెల్లి వారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన దిశాలి. సిపిఎం కేంద్ర కమిటీ లోకి చిన్న వయస్సులో ఎదిగిన వారి పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి.అని అన్నారు.సనాతన ధర్మాన్ని ఆచార సాంప్రదాయాలను పాటించే నేపథ్యం గల బ్రాహ్మణీయ కుటుంబం నుండి వచ్చిన వాటిని పటాపంచలు చేసి పేదలు వ్యవసాయ కార్మికులు కష్టజీవులు కార్మికుల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసి 50 ఏళ్ల పాటు వెనుదిరగకుండా దేశ రాజకీయాల్లో కీలక నేతగా ఎదిగిన వారి జీవితం నేటి యువతకు ఒక గొప్ప ఆదర్శం. నీ కచ్చిగా మాట్లాడడం, వెన్ను చూపని ధీరత్వం ఆయనను దేశ రాజకీయాల్లో ఒక శక్తిగా నిలబెట్టింది.అని కొనియాడారు.తెలుగు,ఇంగ్లీషు, మలయాళం,బెంగాలీ లాంటి ఉర్దూ భాషల్లో తనకున్న ప్రావీణ్యం వారిని ప్రపంచ రాజకీయాల్లో కీలక నేతగా మార్చింది. నేపాల్ మావోయిస్టు పార్టీ ఆయుధాలను వదిలి పార్లమెంటరీ రాజకీయాల్లో ప్రవేశించే విషయంలో వారి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు సాగిందనేది ప్రపంచానికి తెలిసిన ఒక బహిరంగ వాస్తవం అని అన్నారు. భారత పార్లమెంట్లో రాజ్యసభకు రెండు పర్యాయాలు ఎన్నికైన వారు పోషించిన పాత్ర వారికి గొప్ప పార్లమెంటరీ నాయకుడిగా అవార్డులు ఇచ్చిన సందర్భంలో విపక్ష పార్టీల నేతలు వారి కోసం మాట్లాడిన మాటలు వారి దార్శనికతను పోరాటపటిమను గుర్తు చేస్తున్నాయి. భారత రాజ్యాంగ రక్షణకై సామాజిక సమస్యలపై దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాదంపై దళితులు,గిరిజనులు, ఆదివాసీలు, మైనార్టీ,క్రిస్టియన్ల,సిక్కులు, జైనులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు వారి హక్కుల ఉల్లంఘన పై పార్లమెంట్ లో వారు పోరాడిన తీరు వారి పదవి విరమణ సందర్భంగా ఇతర రాజకీయ నేతలను కన్నీరు పెట్టించింది. ఉత్తమ పార్లమెంటేరియన్ గా,రాజకీయవేత్తగానే కాకుండా పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ అనేక పుస్తకాలను రచించిన ఒక గొప్ప రచయితగా ఆయన గుర్తింపును పొందాడు.కమ్యూనిస్టు ఉద్యమ వ్యతిరేకులు సైతం ఆయనతో సైతాంతికంగా లేదా ఆర్థిక అంశాలపై సవాల్ చేసే సాహసం చేసే వారు కాదన్నది జగమెరిగిన సత్యం.సిపిఎం నిర్మాణంలో ఎలాంటి సమస్యలు రాకుండా అందర్నీ కలుపుకో పోవాలని ఐక్యంగా పార్టీ నిర్మాణాన్ని రూపొందించాలని వారి అంకితభావం సిపిఎంకు ప్రతిష్టను తెచ్చిపెట్టాయి.అని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా జరిగే ప్రతి ఆందోళనకు మద్దతు ఇవ్వడమో కాకుండా ప్రత్యక్ష పరోక్ష సహకారాన్ని అందించే విజయవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడంలో కీలక భూమిక వారు పోషించారు. 2006 యూపీఏ వన్ ప్రభుత్వ ఏర్పాటు నిర్మాణంలో కీలకంగా వ్యవహరించి ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టం సమాచార చట్టం విద్యాహక్కు చట్టం లాంటి చట్టాలను సాధించడంలో వారిని ఎనలేని కృషి. దేశం ప్రమాదపుటంచుల్లో ఉన్న ఈ సమయంలో వారు లేకపోవడం దేశ రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం లేకుండా పోవడం సిపిఎం పార్టీకే కాకుండా భారత కమ్యూనిస్టు ఉద్యమాలకు ఎవరు తీర్చలేని నష్టం.వారి ఆశయాలను, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లే తరాలను తయారు చేయడమే వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం గంజి మురళీధర్ పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు,పట్టణ ,మండల కమిటీ తుమ్మల పద్మ, అవుట రవీందర్ పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి దండెంపల్లి సరోజ అద్దంకి నరసింహ బొల్లు రవీందర్, కొండ వెంకన్న, సలివోజు సైదాచారి, కొత్త అంజయ్య, పుప్పాల మట్టయ్య,పుష్పలత, గంజి రాజేష్, శ్రీ వాణి, సుష్మ, రజిని,మారయ్య తదితరులు పాల్గొన్నారు.

### 13 న ఇస్కఫ్ నల్లగొండ జిల్లా మహాసభ

**ఇస్కఫ్ జిల్లా కన్వీనర్ ఎల్. సత్యం**

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య )

భారత సాంస్కృతిక సహకార, స్నేహ సంఘం (ఇస్కఫ్) నల్లగొండ జిల్లా మహాసభలను ఈ నెల 13 న ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐఎంఏ ) మీటింగ్ హాలులో నిర్వహిస్తున్నట్లు ఇస్కఫ్ జిల్లా కన్వీనర్ ఎల్. సత్యం తెలిపారు. భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక సమస్యలపై మహాసభలో విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి, సత్ సంప్రదాయాలు, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ వాటిని భవిష్యత్ తరాలకు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై మహాసభలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మహాసభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం,ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాల్, ప్రముఖ న్యాయవాది, ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆది రెడ్డి, ఇస్కఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారింగ్ భిక్షమయ్య, ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, నల్లగొండ పట్టణ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమేష్ పాల్గొననున్నట్లు ఎల్. సత్యం తెలిపారు.

ఇస్కఫ్ జిల్లా మహాసభకు డాక్టర్లు, న్యాయవాదులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, మేధావులు, సాంస్కృతిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య )




రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, నల్లగొండ వారి ఆధ్వర్యం లో జిల్లా లోని అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికారులు మాట్లాడుతూ..ఈ లోక్ అదాలత్ కొరకు జిల్లా వ్యాప్తంగా 14 లోక్ అదాలత్ బెంచిలను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ లోక్ అదాలత్ లో 33 - సివిలు, 2813 - క్రిమినలు, 68- మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు, 9281-ట్రాఫిక్ చలాన్ కేసులు, 77 -బ్యాంకు రికవరీ కేసులు, 11 - సైబర్ క్రైమ్ కేసులు, మొత్తం -- 12283 (పెండింగ్,ప్రి-లిటిగేషన్) కేసులు పరిష్కరించబడినవి. ఇందులో ప్రమాద భీమా కేసులలో రూ.7,62,44,348/- నష్టపరిహారం ఇప్పించగ, బ్యాంకు రికవరీ -6217000/-, ట్రాఫిక్ చలాన్ -31,32,180/, సైబర్ క్రైమ్ కేసులలో రూ.117262/- రికవరీ డబ్బులు యిప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా జడ్జి, చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ .పి .వసంత్ , కార్యదర్శి హిమబిందు గొల్ల ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ .సతీష్ కుమార్, బి.అశోక్ కుమార్, ఇతర న్యాయవాదులు, బ్యాంకు, బి.ఎస్.ఎన్.ఎల్ అండ్ ఇతర ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్ ఆఫీసర్స్ , కక్షిదారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బైరంపల్లిలో బీఆర్ఎస్‌కు పెరిగిన బలం..



**మాజీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరిక..**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్త వేదిక సూర్య):

మిడ్జిల్ మండలం బైరంపల్లి గ్రామంలో రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డా. సి. లక్ష్మారెడ్డి సమక్షంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు డా. సి. లక్ష్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తూ పనిచేయాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని లక్ష్మారెడ్డి పేర్కొన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. ఈ చేరికలతో బైరంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 116
ఆదివారం
13 సెప్టెంబర్ 2026

# తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాదుల పాత్ర చారిత్రాత్మకం

**బీజేపీ పోరాట ఫలితంగానే తెలంగాణ విమోచన చరిత్రకు అధికారిక గుర్తింపు: మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు**

**ఓట్ల కోసం సెప్టెంబర్ 17 చరిత్రను వక్రీకరించొద్దు**

**బీజేపీ అధికారంలోకి వస్తే అధికారికంగా తెలంగాణ లిబరేషన్ డే నిర్వహిస్తాం: ఎన్. రాంచందర్ రావు**

**బైరాన్‌పల్లి, పరకాల ఘటనలు నిజాం నిరంకుశ పాలనకు నిదర్శనం: డా. కె. లక్ష్మణ్**

**నిజాం ధనికుడు.. ప్రజలు పేదలు అయ్యారు : మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్**

**విమోచన చరిత్రను భావితరాలకు అందించడమే లక్ష్యం: నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**



హైదరాబాద్, సెప్టెంబర్ 12 వార్త వేదిక సూర్య

తెలంగాణ విమోచన చరిత్రలో జాతీయవాద సంస్థలు పోషించిన పాత్రపై "తెలంగాణ విమోచనం -- జాతీయవాదుల పాత్ర" అనే అంశంపై తెలంగాణ విమోచన కమిటీ--బీజేపీ ఆధ్వర్యంలో, కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ప్రత్యేక మేధావుల సదస్సు శనివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ అతిథులుగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ పోరాట ఫలితంగానే తెలంగాణ విమోచన చరిత్రకు అధికారిక గుర్తింపు సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు.

మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాద సంస్థల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ఆర్య సమాజ్, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, హిందూ మహాసభ వంటి సంస్థలు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి, తమదైన రీతిలో పోరాటాలు నిర్వహించాయని తెలిపారు.

1998 నుంచే భారతీయ జనతా పార్టీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో పోరాటాన్ని ప్రారంభించిందని, ఆ పోరాటంలో తనను కూడా భాగస్వామిని చేసి అనేక కార్యక్రమాలు నిర్వహించారని ఆయన గుర్తుచేశారు. ఏళ్ల తరబడి బీజేపీ నిర్వహించిన పోరాటాలు, విమోచన దినోత్సవ కార్యక్రమాల ఫలితంగానే నేడు కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు.

నిజాం ప్రపంచంలోని అత్యంత సంపన్న పాలకుల్లో ఒకరిగా పేరు పొందినప్పటికీ, ఆయన పాలనలో సామాన్య ప్రజలు పేదరికం, అణచివేత, దోపిడీకి గురయ్యారని పేర్కొన్నారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం జరిగిన పోరాట చరిత్రను ఎవరూ మరుగున పడనివ్వకూడదన్నారు.

ఓట్ల కోసం సెప్టెంబర్ 17 చరిత్రను వక్రీకరించొద్దు: ఎన్. రాంచందర్ రావు

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజల విమోచనకు సంబంధించిన చారిత్రక దినమన్నారు. ఓట్ల కోసం, ఎంఐఎం రాజకీయ ఒత్తిళ్లకు అనుగుణంగా సెప్టెంబర్ 17 చరిత్రను వక్రీకరించడం సరికాదని అన్నారు.

తెలంగాణ విమోచనం ఏ ఒక్క పార్టీ చేసిన పోరాటం కాదని, సామాన్య ప్రజలు, మహిళలు, యువత, రైతులు కలిసి చేసిన ప్రజా పోరాటమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సెప్టెంబర్ 17ను అధికారికంగా హైదరాబాద్ లిబరేషన్ డేగా నిర్వహిస్తోందన్నారు.

బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ లిబరేషన్ డేగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని రాంచందర్ రావు తెలిపారు. చరిత్రను ఎవరూ వక్రీకరించకుండా వాస్తవాలను భావితరాలకు అందించాలన్నారు.

బైరాన్‌పల్లి, పరకాల ఘటనలు నిజాం నిరంకుశ పాలనకు నిదర్శనం: డా. కె. లక్ష్మణ్

రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణ విమోచన పోరాటంలో బైరాన్‌పల్లి, పరకాల ఘటనలు నిజాం, రజాకార్ల దమనకాండకు నిదర్శనాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొన్న అణచివేత, అమరవీరుల త్యాగాలను చరిత్ర నుంచి మరుగున పడనివ్వకూడదన్నారు.

తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాద సంస్థలు, దేశభక్తులు పోషించిన పాత్రను చరిత్రలో సముచితంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం జరిగిన ఈ పోరాటం భారత చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయమని పేర్కొన్నారు.

నిజాం ధనికుడు.. ప్రజలు పేదలు అయ్యారు: మాజీ ఎంపీ విమోచన కమిటీ చైర్మన్ డా. బూర నర్సయ్య గౌడ్

తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు తీవ్ర దోపిడీకి, అణచివేతకు గురయ్యారని అన్నారు. నిజాం ప్రపంచంలోని అత్యంత ధనిక పాలకుల్లో ఒకరిగా ఎదిగిన సమయంలో, ఆయన పాలించిన ప్రాంతంలోని సామాన్య ప్రజలు మాత్రం పేదరికంలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

ప్రజల సంపద, వనరులను దోచుకోవడం ద్వారా నిజాం అపారమైన సంపదను కూడబెట్టుకున్నారని, కానీ ఆ సంపద సామాన్య ప్రజల జీవితాలను మార్చలేదన్నారు. ప్రజలకు కనీస హక్కులు, స్వేచ్ఛ లేకుండా నిరంకుశ పాలన కొనసాగిందని తెలిపారు.

రజాకార్ల అరాచకాలు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలు చేసిన పోరాటమే తెలంగాణ విమోచన పోరాటమని అన్నారు. విమోచన అమరవీరుల త్యాగాలను గుర్తుచేస్తూ, వాస్తవ చరిత్రను యువతకు అందించేందుకు తెలంగాణ విమోచన కమిటీ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు.

విమోచన చరిత్రను భావితరాలకు అందించడమే లక్ష్యమని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు.

తెలంగాణ విమోచన కమిటీ--బీజేపీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ విమోచన పోరాటంలో జాతీయవాదుల పాత్రను ప్రజలకు వివరించడంతో పాటు, వాస్తవ చరిత్రను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహించామని తెలిపారు.

విమోచన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయాలకు అతీతంగా ప్రజల చరిత్రగా గుర్తించి, తెలంగాణలో అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించాలనే డిమాండ్‌తో బీజేపీ, తెలంగాణ విమోచన కమిటీ నిరంతరం పోరాడుతాయని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ సదస్సులో మేధావులు, చరిత్రకారులు, కళాశాల--పాఠశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, వైద్యులు, మాజీ సైనికులు, విద్యార్థులు, జాతీయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ రావు, అశోక్, తెలంగాణ విమోచన కమిటీ సభ్యులు బంగారు శృతి, డా. ప్రకాష్ రెడ్డి, కప్పర ప్రసాద్, కిరణ్ గౌడ్, వెంకట్ రెడ్డి, సంజయ్ ఘనతే, సందీప్, సాయి, రవీందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి తూటిపల్లి రవి, కళ్యాణ్ నాయక్, అధికార ప్రతినిధులు డా. సమత, తాడూరి శ్రీనివాస్, సోలంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్



## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన జీఎంఆర్ కుటుంబం..

**సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాశం మృతదేహానికి నివాళులు..**

**తిమోతి కుటుంబానికి పరామర్శ**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్త వేదిక సూర్య ):

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే మానవత్వానికి నిదర్శనమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) సోదరుడు జి. భాస్కర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చిన్నచింతకుంట మండలం, టౌన్‌లో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సి. ప్రకాశం పార్థివ దేహాన్ని ఆయన సందర్శించారు. పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఇటీవల మృతి చెందిన తిమోతి కుటుంబ సభ్యులను భాస్కర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, జీఎంఆర్ కుటుంబం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వాములై వారికి తోడుగా ఉండటమే తమ కుటుంబం లక్ష్యమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె. వెంకటేష్ యాదవ్, యూత్ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పోర్ల వెంకటేష్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, యాకూబ్, ప్రతాప్, శేఖర్, జంగీర్, అహ్మద్, గౌస్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం

**పట్టణంలో మెరుగైన వెలుగుల కోసం నూతన లైట్ల ఏర్పాటు**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్త వేదిక సూర్య):



కొత్తకోట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ప్రారంభించారు. పట్టణంలోని 7వ వార్డు పరిధిలో అంగన్వాడీ పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన ఈ లైట్లను శనివారం ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు రాత్రివేళల్లో రహదారులు, ప్రధాన ప్రాంతాల్లో వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే 7వ వార్డు కౌన్సిలర్ సత్యంగాయత్రి, నవీన్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డితో పాటు బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. నూతన ఐమాక్స్ లైట్ల ఏర్పాటుతో 7వ వార్డు పరిధిలో రాత్రివేళల్లో వెలుతురు సౌకర్యం మెరుగుపడటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పీహెచ్‌డీ పట్టా పొందిన ఎన్‌టీఆర్ కళాశాల అధ్యాపకురాలు..

**ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ స్వీకరణ**

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్త వేదిక సూర్య ):




మహబూబ్‌నగర్‌లోని ఎన్‌టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగానికి చెందిన అధ్యాపకురాలు బి. అనిత ప్రతిష్టాత్మకమైన పీహెచ్‌డీ పట్టాను సాధించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నిర్వహిం చిన 85వ స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె గౌరవనీయ గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. రసాయన శాస్త్ర రంగంలో బి. అనిత చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఈ డాక్టరేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డి. అన్నపూర్ణ పద్మావతి పర్యవేక్షణలో "సింతేసిస్ అండ్ స్ట్రక్చరల్ ఇన్వెస్టిగేషన్ అఫ్ చోలేస్తేరిల్ కార్బామేట్ దేరివాటివ్స్ " అనే అంశంపై ఆమె పరిశోధన చేపట్టారు. పరిశోధనలో భాగంగా సంబంధిత అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేసి తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. అధ్యాపక వృత్తితో పాటు పరిశోధన రంగంలోనూ రాణిస్తూ పీహెచ్‌డీ పట్టా సాధించడం పట్ల ఎన్‌టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది డాక్టర్ బి. అనితను అభినందించారు. భవిష్యత్తులోనూ రసాయన శాస్త్ర రంగంలో మరిన్ని పరిశోధనలు కొనసాగిస్తూ కళాశాలకు, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



## బహుముఖ ప్రజ్ఞాశాలి సీతారాం ఏచూరి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 12 (వార్త వేదిక సూర్య)

కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరి మార్క్సిస్టు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప నాయకుడని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే ఎస్ఎఫ్ఐలో పనిచేసి జేఎన్‌యూలో మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని, ప్రజా ఉద్యమాలు, పార్లమెంటరీ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. రాష్ట్ర నాయకులు రాజు మాట్లాడుతూ మతోన్మాదం, కులతత్వం, వివక్షకు వ్యతిరేకంగా ఏచూరి అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ ఆయన రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు. కార్యక్రమంలో నల్లవెల్లి కురుమూర్తి, పద్మ, కడియాల మోహన్, చంద్రకాంత్, రాజ్‌కుమార్, ప్రశాంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే బలం... ప్రజాసేవే లక్ష్యం

**కష్టాల్లో అండగా.. ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుండే చించోడ్ అభిమన్యు రెడ్డి..**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 12(వార్త వేదిక సూర్య ):



ప్రజల కోసం ఆలోచించే మనసు.. ప్రజల సమస్యలపై స్పందించే గుణం.. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచే తత్వం.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే నిబద్ధత.. ఇవే ఒక నిజమైన నాయకుడి లక్షణాలు. అలాంటి లక్షణాలతో ప్రజల మధ్య తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న వ్యక్తిగా జడ్చర్ల నియోజకవర్గం లో చించోడ్ అభిమన్యు రెడ్డి నిలుస్తున్నారు. ప్రజల సమస్యలను కేవలం విని వదిలేయకుండా, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్న అభిమన్యు రెడ్డి.. జడ్చర్ల నియోజకవర్గ ప్రజలతో నిరంతరం మమేకమవుతూ ఉంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సమస్యల పరిష్కారం కోసం పోరాడటం ఆయన పనితీరులో భాగంగా మారింది. "అన్నా" అని ఆప్యాయంగా పిలిచిన ప్రతి ఒక్కరికీ.. "నేను ఉన్నాను" అనే భరోసా కల్పించడం ఆయన ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం చేయడం, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి కావడం ద్వారా ప్రజలతో తన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నారు.

**ప్రజల నమ్మకమే అసలైన బలం...**

పదవులు, హోదాల కంటే ప్రజల విశ్వాసానికే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న అభిమన్యు రెడ్డి.. "ప్రజలే నా బలం -- ప్రజాసేవే నా లక్ష్యం" అనే ఆలోచనతో పనిచేస్తున్నారని ఆయనను అభిమానించే వారు చెబుతున్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ధైర్యంతో పాటు, పరిష్కారం కోసం ముందడుగు వేసే కార్యాచరణ కూడా ఉండాలనే భావనతో ఆయన పనిచేస్తున్నారు. యువతకు అండగా నిలవడం, ప్రజల అవసరాలను తెలుసుకోవడం, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. కష్టాల్లో తోడుగా.. అవసరంలో అండగా.. ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకత్వమే తన లక్ష్యంగా చించోడ్ అభిమన్యు రెడ్డి ప్రజల మధ్య తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

# అద్దె ఇంటికీ కులం అడ్డు?

**వివక్షకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు**

**వివక్షకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్**




మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 12 (వార్తావేదిక సూర్య ):




కులం ఆధారంగా ఇళ్లు అద్దెకు ఇవ్వబోమంటూ ఏర్పాటు చేసిన బోర్డు వివాదానికి దారితీసింది. లంబాడ కులానికి చెందిన వారికి ఇళ్లు అద్దెకు ఇవ్వకూడదంటూ బహిరంగంగా బోర్డు ఏర్పాటు చేయడం పట్ల బంజారా సేవాదళ్ ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై స్పందించిన బంజారా సేవాదళ్ నాయకులు శనివారం మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేశారు. కులం పేరుతో వ్యక్తుల పట్ల వివక్ష చూపడం సామాజికంగా ఆమోదయోగ్యం కాదని పేర్కొంటూ, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇలాంటి చర్యల వల్ల సమాజంలో విభేదాలు పెరిగే అవకాశం ఉందని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. కుల వివక్షను అడ్డుకోవడంతో పాటు బాధిత వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

ఫిర్యాదు కార్యక్రమంలో బంజారా సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరినాయ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయక్, నవాబ్‌పేట మండల అధ్యక్షులు శ్యామ్ నాయక్, శంకర్ నాయక్, దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# రామన్నపేట కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం




**రామన్నపేట, సెప్టెంబర్ 12 (వార్తా వేదిక సూర్య)**

2026: జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రామన్నపేట కోర్టుల పరిధిలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి. సబిత ఆధ్వర్యంలో జరిగింది. జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులకు రాజీ పరిష్కారం ద్వారా ముగింపు లభించింది. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు 77, సివిల్ కేసులు 03, బ్యాంకు ప్రీ-లిటిగేషన్ కేసులు 06, వాటికి సంబంధించిన మొత్తం రూ. 1,09,870/-, ఈ-పెట్టి కేసులు 735, వాటికి సంబంధించిన మొత్తం రూ. 7,350/-, అలాగే ఋణ కేసులు 755 పరిష్కరించబడినవి. ఈ విధంగా మొత్తం 1,576 కేసులు పరిష్కరించబడినవి. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు, పరస్పర అంగీ కారంతో వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించినది. న్యాయ సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర, సులభ మరియు ఉచిత న్యాయ సహాయం అందించడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొని, కేసుల పరిష్కారానికి సహకరించారు



## యాదాద్రి భువనగిరి

# సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం

**సిర్పంగి స్వామి**
**(సిపిఎం మండల కార్యదర్శి)**
**వలిగొండ సెప్టెంబర్ 12 ( వార్తా వేదిక సూర్య ):**



సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావని ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు .శనివారం రోజున సిపిఎం వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సిపిఎం కార్యాలయం వద్ద జరిగింది ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావని ఆయన మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,దుబ్బ లింగం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,నాయకులు, వేముల లక్ష్మయ్య, కొండూరు సత్తయ్య,శీలం ఇందిర,ద్యానబోయిన యాదగిరి,తదితరులు పాల్గొన్నారు

# అండర్ 17 కబడ్డీ విజేతలుగా గాయత్రి స్కూల్ విద్యార్థులు



**వలిగొండ: సెప్టెంబర్ 12 ( వార్తా వేదిక సూర్య )**

వలిగొండ లో మండల స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా మూశాయి. అండర్ 17 కబడ్డీలో గాయత్రి స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారిని గాయత్రి యజమాన్యం ఘనంగా అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ. క్రీడలు విద్యార్థుల్లో శారీరక మానసిక క్రమశిక్షణ నేర్పిస్తుందని అన్నారు. విజేతలను ముక్కామల విగ్నేష్, గూడూరు జస్వంత్ రెడ్డి, గరిసే మణిశంకర్, గర్దాస్ నితీష్, పొన్నాల తరుణ్ రెడ్డి, దోమల శివకుమార్, రాపోలు సాత్విక్, మార్క ప్రేమ్ కుమార్, ఎండి సోహెల్, కంకల అఖిల్ కుమార్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పడమటి మురళీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భీమిడి యాదిరెడ్డి, ప్రిన్సిపాల్ కొంతం బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకూర వెంకటేష్, భీమిడి కవిత, జక్క నవీన్ రెడ్డి, పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే శ్రీ చైతన్య లక్ష్యం

**- లక్ష్యసాధనకు క్రమశిక్షణ, పట్టుదలే ఆయుధాలు..**
**వైఎస్సార్ గార్డెన్‌లో ఘనంగా స్వాగత వేడుకలు**



**భువనగిరి, సెప్టెంబర్ 12 ,వార్త వేదిక సూర్య**

విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. భువనగిరి పట్టణంలోని వైఎస్సార్ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల సందడి, సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహభరితంగా సాగింది.

కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి, తంగళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని అన్నారు. ఈ దశలో ఏర్పరుచుకునే లక్ష్యాలు, అలవర్చుకునే క్రమశిక్షణ భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. నిరంతర సాధన, కష్టపడి పనిచేసే తత్వంతో ముందుకు సాగితే విజయం తప్పక సొంతమవుతుందని విద్యార్థులకు సూచించారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు చిన్న వయసులోనే తమ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలతో శ్రమించాలని సూచించారు. మార్కులతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సమయపాలన, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ అంబోజు మల్లేశ్ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి రోజు నుంచే చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్రమబద్ధమైన అధ్యయనంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు భవిష్యత్ పోటీ పరీక్షలకు సైతం వారిని సన్నద్ధం చేసేలా అధ్యాపక బృందం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి మాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తంగళ్లపల్లి రవికుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేందుకు పాఠ్యాంశాల పరిజ్ఞానంతో పాటు సాధారణ జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటేనే విజయాన్ని అందుకోగలరని అన్నారు. కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ మాట్లాడుతూ విద్యతో పాటు మంచి సంస్కారం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు చేస్తున్న కృషిని అభినందించారు.

రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకుని సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఆరోగ్యం, క్రమశిక్షణ, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలుస్వాగత వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలకడంతో కళాశాల ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కొండలు రెడ్డి, సంతోష్, మురళి, స్టీఫెన్, శ్రీకాంత్, శైలేష్, ప్రవీణ్, దీపిక, భవిత, అనూష, శ్రీలత, మమత, పర్వీన్ తదితరులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతదేశ మార్క్సిస్టు మేధావి ఏచూరి సీతారాం

**- సిపిఐ (ఎం) పార్టీ మండల కార్యవర్గ సభ్యులు కల్లూరి నగేష్**

**రామన్నపేట సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య)**

భారతదేశ మార్క్సిస్టు మేధావి ఏచూరి సీతారాం ఏచూరి అని సిపిఐ (ఎం) పార్టీ మండల కార్యవర్గ సభ్యులు కల్లూరి నగేష్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, దేశ సమైక్యత కోసం తుది శ్వాస వరకు కృషి చేయడమేకాకుండా మతోన్మాద మనువాద శక్తులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య అభ్యుదయ లౌకిక శక్తులను ఏకం చేసిన నాయకుడు, ప్రపంచ దేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన మార్క్సిస్టు నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు అమంజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా శనివారం రామన్నపేట పట్టణ సిపిఐ (ఎం) కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పిస్తూ మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు మండల కమిటీ సభ్యులు బావుండ్లపల్లి బాలరాజు గొరిగే సోములు పట్టణ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ ఆముద ఆంజనేయులు దూదిమెట్ల సైదులు పాల్గొన్నారు




# యువత పోటీ పరీక్షల్లో రాణించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మేందర్ రెడ్డి.**

**మోత్కూరు, సెప్టెంబర్ 12 ( వార్త వేదిక సూర్య);**

యువత అన్ని రంగాల్లో ముందుంటూ, పోటీ పరీక్షలకు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మో త్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో తెలంగాణ మాదిగ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సహకారంతో, (ఎస్.ఎన్ ఆర్ )ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచాలనే మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రధానంగా కానిస్టేబుల్, సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు సిద్ధమౌవుతున్న అభ్యర్థులకు ఈ పుస్తకాలు ఎంతగా నో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు, యువత సమయాన్ని వృథా చేయకు ండా అన్ని రకాల పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదువుకొ ని ఉద్యోగాలు సాధించాలని. లక్ష్య సాధన కోసం కృషి చేస్తే విజయం తప్పక లభిస్తుందని వి ద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సామాజిక బా ధ్యతతో విద్యార్థులకు చేయూతనం దిస్తున్న (ఎస్ ఎన్ ఆర్.) ఫౌండేషన్ ప్రతినిధులను, అసోసియేషన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతి నిధులు శ్రీను, నరేష్, రాంబాబులతో పాటు తెలంగాణ మాదిగ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నా యకులు, మోత్కూరు అడ్డగూడూరు మండల అ ధ్యక్షులు పొన్నబోయిన రమేష్,కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, బి.ఆర్ ఎస్ నాయకులు కొండ సోమమల్లు,గజ్జి మల్లేష్, బి.ఆర్. ఎస్ వి.మండల అధ్యక్షులు పబ్బు ప్రవీణ్, స్థానిక నాయకులు పోన్నె బోయిన మత్స్యగిరి కొంపెల్లి మల్లేష్ బోడిగే మల్లేష్ పబ్బు హనుమయ్య పాల్గొన్నారు..



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 116 || ఆదివారం సెప్టెంబర్, 13, 2026



## యాదాద్రి భువనగిరి

# బస్సుల్లో చోరీలు.. నలుగురి ముఠా అరెస్ట్

**- 45 గ్రాముల బంగారు నగలు, 32.5 గ్రాముల మంగళసూత్రం స్వాధీనం**

**చౌటుప్పల్, రామన్నపేటలో చోరీలకు పాల్పడిన ముఠా**

**రామన్నపేట సెప్టెంబర్ 13 (వార్తా వేదిక సూర్య):** రద్దీగా ఉండే బస్టాండ్లు, బస్సులను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను రామన్నపేట పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి మొత్తం 77.5 గ్రాముల బంగారు ఆభరణాలు, స్విఫ్ట్ డిజైర్ కారు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు రామన్నపేట పోలీసులు శనివారం కేసు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా చీరాల మండలానికి చెందిన కావడి అలివేలు (45), కర్రెద్దుల మరియమ్మ (33), కావడి మహంకాళి అలియాస్ లక్ష్మి (39), చోట భానుప్రసాద్ (24) కలిసి దొంగతనాలు చేసి డబ్బు సంపాదించాలని కుట్ర పన్నినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 4న చీరాల నుంచి స్విఫ్ట్ డిజైర్ కారులో బయలుదేరి దాచేపల్లిలో ఒక రోజు బస చేశారు. అనంతరం హైదరాబాద్ హయాత్‌నగర్‌లో మహంకాళి అద్దె ఇంట్లో ఉన్నారు.

**చౌటుప్పల్‌లో 45 గ్రాముల బంగారం చోరీ**

ఈ నెల 7న చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్‌లో రద్దీని ఆసరాగా చేసుకుని హైదరాబాద్‌కు వెళ్తున్న బస్సులో ఎక్కుతున్న మహిళ పర్సులోని బంగారు ఆభరణాలను అపహరించారు. ఇందులో 7.5 గ్రాముల చిన్న చెవి కమ్మలు, 15 గ్రాముల పెద్ద చెవి కమ్మలు, 2.5 గ్రాముల రెండు ఉంగరాలు, 20 గ్రాముల రెండు బంగారు గొలుసులు ఉన్నాయి. మొత్తం 45 గ్రాముల బంగారు నగలను చోరీ చేశారు. ఈ ఘటనపై చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 504/2026గా కేసు నమోదైంది.

**మంగళసూత్రాన్ని బ్లేడుతో కట్ చేసి..**

మరుసటి రోజు మళ్లీ చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్న నిందితులు రామన్నపేట వైపు వెళ్లే బస్సులో ప్రయాణికుల మాదిరిగా ఎక్కారు. పల్లివాడకు చెందిన నాంపల్లి రానర్సమ్మ మెడలో ఉన్న సుమారు 32.5 గ్రాముల బంగారు పుస్తెలతాడును బ్లేడుతో కట్ చేసి అపహరించారు. దీని విలువ సుమారు రూ.75 వేలుగా పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 189/2026గా కేసు నమోదైంది.

**వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు**

చోరీల అనంతరం నిందితులు హైదరాబాద్‌లో రెండు రోజులు ఉన్నారు. తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లేందుకు టోల్‌గేట్లను తప్పించుకుంటూ చౌటుప్పల్--రామన్నపేట--చిట్యాల మార్గంలో ప్రయాణిస్తుండగా రామన్నపేట పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. విచారణలో నిందితులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో గతంలోనూ చోరీలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.



స్వాధీనం చేసుకున్నవి

- 32.5 గ్రాముల బంగారు పుస్తెలతాడు
- 45 గ్రాముల బంగారు ఆభరణాలు
- స్విఫ్ట్ డిజైర్ కారు (ఏపీ 40 జీశ 6438)
- రెండు సెల్‌ఫోన్లు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రామన్నపేట ఎస్ఐ తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**వలిగొండ సెప్టెంబరు 12 ( వార్తావేదిక సూర్య ):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాశీశ్ యాదవ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు రామన్నపేట సిఐ ఆధ్వర్యంలో వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రామన్నపేట సీఐ మొలుగూరి రవి, వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పాల్గొని మండల ప్రజలందరూ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని డీజే లకు ఎలాంటి అనుమతులు లేవని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా , అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు.

# ప్రవక్త మహమ్మద్ చూపిన శాంతి మార్గంలో నడవాలి

**- జాతి, కుల, మత, భాషా భేదాలు లేకుండా మానవులంతా సమానమే..**

**మక్కా మసీదులో ఘనంగా సిరతున్ నబి జల్సా**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 12 వార్త వేదిక సూర్య**

మహమ్మద్ ప్రవక్త (స) సూచించిన శాంతి, సోదరభావం, మానవత్వం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జమ్మియతుల్ ఉలేమా-ఏ-హింద్ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమూద్ జుబేర్ ఖాస్మీ పిలుపునిచ్చారు. పహాడీనగర్‌లోని మక్కా మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సిరతున్ నబి జల్సా కార్యక్రమానికి ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ముఫ్తీ మహమూద్ జుబేర్ ఖాస్మీ మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త (స) మానవాళికి జాతి, కులం, వర్గం, భాష వంటి భేదాలు లేకుండా మానవులంతా సమానమేనని చాటి చెప్పారని అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ప్రవక్త బోధించారని తెలిపారు. శత్రువులను సైతం ప్రేమించే గుణాన్ని, క్షమాగుణాన్ని మహమ్మద్ ప్రవక్త తన ఆచరణ ద్వారా చూపించారని పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించి, న్యాయం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి ప్రవక్త మహమ్మద్ అని అన్నారు. ఇస్లాం అంటే శాంతి.. శాంతి అంటేనే ఇస్లాం అనే సందేశాన్ని ప్రపంచ మానవాళికి అందించారని తెలిపారు. పేదలు, నిరుపేదల పట్ల దయ, కరుణ చూపాలని ప్రవక్త సూచించారని, ఇతరులకు ఉపయోగపడే వ్యక్తే మానవుల్లో గొప్పవాడని ఆయన బోధించారని ముఫ్తీ మహమూద్ జుబేర్ ఖాస్మీ వివరించారు. సమాజంలో ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హజరత్ మౌలానా సయ్యద్ అక్బర్ సాహెబ్, ముఫ్తీ గయాసుద్దీన్ రహమానీ సాహెబ్, మహమ్మద్ హుషారుద్దీన్ సానీ సాహెబ్, జాఫర్ పాషా సాహెబ్, ఫసియుద్దీన్ నద్వీ సాహెబ్, థౌసీఫ్ సాహెబ్, ఫెరోజ్ సాహెబ్, సయ్యద్ బాకీ యాతుల్లా సాహెబ్, సిగియతుల్లా సాహెబ్, ముఫ్తీ అజహార్ సాహెబ్, ఇమాదుల్ హసన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డుకు నీరు.. ప్రతి ఇంటికి భరోసా!

**- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో జలీల్‌పురలో బోరు ఏర్పాటు**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 12 వార్త వేదిక సూర్య**

భువనగిరి పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మున్సిపల్ పాలకవర్గం చర్యలు చేపడుతోంది. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని అవసరమైన ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ తాంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల తెలిపారు. పట్టణంలోని 27వ వార్డు జలీల్‌పురలో తాగునీటి సమస్య ఉందన్న స్థానికుల విజ్ఞప్తి మేరకు మున్సిపల్ ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు చేశారు. ఈ బోరు పనులను చైర్మన్, వైస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ బురహన్ మాట్లాడుతూ వార్డులో ఇకపై మంచి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో భువనగిరి పట్టణంలోని అన్ని వార్డుల్లో నీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ మోహన్, అఫ్రోజ్, సమీర్, అజర్, ఇంతియాజ్, ముస్తాక్ సాహెబ్, గఫ్ఫార్, ఖలీం, ఆజాజ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లక్ష్యం

**- 23వ వార్డులో ముగ్గురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 12 వార్త వేదిక సూర్య**

ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేదవాని గడపకు చేరేలా చూడటంతో పాటు, ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద రోగులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించడమే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లక్ష్యమని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత--జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ తెలిపారు.

భువనగిరి పట్టణంలోని 23వ వార్డుకు చెందిన గంగారం సత్తయ్యకు రూ.54,000, కడారి గోపాల్‌కు రూ.7,500, కొండమడుగు యాదమ్మకు రూ.11,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్ బర్రె పూజిత--జహంగీర్ చేతుల మీదుగా శనివారం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక స్థోమత లేక వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో షేక్ మజార్ బబ్లూ, బర్రె క్రాంతి, కడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరులో భారీ వర్షం రైతుల్లో ఆనందం



**మోత్కూరు, సెప్టెంబర్ 12 ( వార్త వేదిక సూర్య:** గత కొద్దిరోజులుగా ఎండలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు శనివారం కురిసిన వర్షం ఊరటనిచ్చింది. మోత్కూరు మండల వ్యాప్తంగా తెల్లవారుజామున నుంచే ఆకాశం మేఘావృతమై మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. సుమారు 15 రోజుల తర్వాత వర్షం పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఇటీవల వర్షాలు లేక వాడిపోతున్న పత్తి, కంది తదితర మెట్ట పంటలకు ఈ వర్షం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంటలు ఎండిపోయే పరిస్థితుల్లో ఈ వర్షం జీవం పోసినట్లయిందని రైతులు పేర్కొంటున్నారు. సాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న పంటలకు ప్రస్తుత వర్షం కొంతమేర ఊరటనిస్తుందని చెబుతున్నారు. మరోవైపు వర్షానికి మండలంలోని పలు గ్రామాలల్లో రహదారులపై నీరు చేరింది. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వరద నిలిచి ప్రజలు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత కొద్దిరోజులుగా ఎండ తీవ్రత, ఉక్కపోతతో సతమతమౌవుతున్న ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**